LGTV
RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల అర్బన్ మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,246 | పేజీలు -12 | గురువారం - 01 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

రబీ సీజన్ కు పంటల మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్
- రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు ఆమోదం
- ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లో ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురానున్నారు
- అంబులెన్సులు, అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం

మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలి

తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చొరవ తీసుకోవాలి

- ★ మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించాం
- ★ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నాం
- ★ ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలి
- ★ సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలి

హైదరాబాద్: : తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో జల్ శక్తి మంత్రి పాటిల్ గారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు మిగతా 2 లో

ఆసియా క్రీడల్లో ఆర్చర్ చికితకు
ఒకేరోజు రెండు స్వర్ణాలు..
సీఎం రేవంత్ రెడ్డి అభినందన

- ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చర్ చికితకు రెండు స్వర్ణాలు
- చికితను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంస
- ఈ విజయంతో 2028 ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన చికిత
- పెద్దపల్లి జిల్లాకు చెందిన క్రీడాకారిణి చికిత

నా ఆస్తులు రూ.1,400 కోట్లు, అన్నీ చట్టబద్ధమే: డీకే శివకుమార్

- కేంద్ర మంత్రి కుమారస్వామికి డీకే కౌంటర్
- నిరాశతో తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- సీఎంగా ఉన్నప్పుడు నైస్ ప్రాజెక్టుపై మౌనంగా ఎందుకున్నారని ప్రశ్న
- ఎలాంటి దర్యాప్తుకైనా తాను సిద్ధమని స్పష్టీకరణ
- బెదిరింపులకు, బ్లాక్‌మెయిళ్లకు భయపడనని తేల్చిచెప్పిన శివకుమార్

కర్ణాటక : తన ఆస్తుల విషయంలో కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి చేస్తున్న ఆరోపణలపై

కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

మహబూబ్ నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సామ రామ్మోహన్ రెడ్డి
వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ శాసనమండలికి త్వరలో జరగనున్న పట్టభద్రుల కోటా ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది. మహబూబ్ నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సామ రామ్మోహన్ రెడ్డి, మిగతా 2 లో

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు
ఢిల్లీలోని ఏఐసీసీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ...
మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!

- జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి
- కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలని పిలుపు
- సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ
- నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య

హైదరాబాద్: వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలు న్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. మిగతా 2 లో

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దుమారం..

కాంగ్రెస్‌ను నిలదీసిన కవిత

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
- రెండు స్థానాల్లోనూ రెడ్డి సామాజిక వర్గానికే అవకాశం
- ఇది సామాజిక అన్యాయమంటూ కవిత తీవ్ర విమర్శ



హైదరాబాద్: తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల మిగతా 2 లో

కిటకిటలాడుతున్న తిరుమల గిరులు.. సర్వదర్శనానికి పోటెత్తిన భక్తులు..

- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- సర్వదర్శనానికి 24 గంటల సమయం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి బయటకు చేరిన క్యూలైన్లు
- మంగళవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.22 కోట్లు

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో వైకుంఠం

దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్ర స్థానంలో ఉంది

ఐగాట్ కర్మ యోగి ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పించాం

- ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో నైపుణ్య శిక్షణ
- తాగునీటి సమస్యపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతర ప్రక్రియగా ఉండాలి
- రియల్ టైమ్‌లో పని చేసేలా ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారు

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖలు అందించే సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకు మిగతా 2 లో

ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు..
సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

- అక్టోబర్ 11 నుంచి 20 వరకు ఉత్సవాలు
- క్యాంపు కార్యాలయంలో ఆహ్వానపత్రిక అందజేత
- సీఎంకు అమ్మవారి ప్రసాదం, వేదాశీర్వచనం
- ఉత్సవాల ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం
- భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశం

అమరావతి: విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 11 నుంచి 20 వరకు జరగనున్న దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రి

సంపాదకీయం

అసలు నకిలీ

మార్లిన్ మన్రో అంటే దాదాపుగా హాలీవుడ్ దేవత. జాన్ స్టెయిన్‌బెక్ ఏమో నోబెల్ గౌరవానికి నోచుకున్న నవలా రచయిత. సహజంగానే రచయితలకంటే నటీమణులకే క్రేజ్ ఎక్కువన్నది ఏ ప్రాంతానికైనా వర్తించే సత్యం కాబట్టి, అమెరికా కూడా అందుకు మినహాయింపు కాదు. స్టెయిన్‌బెక్ భార్య తరఫు మేనల్లుడైన ఓ 17 ఏళ్ల కుర్రాడు మార్లిన్ 'బానిస'. అలాంటివాడికి మార్లిన్‌ను స్టెయిన్‌బెక్ కలిశాడనే 'ఘోరమైనతప్పిదం' మేనత్త చేసిందట. ఆ కుర్రాడు దాన్ని నమ్మకపోయినా మామగారి పట్ల అతడి 'మర్యాద' ఆకాశాన్నంటింది. ఇక తప్పదన్నట్టుగా, ఆటోగ్రాఫ్ చేసిన ఒక ఫొటోను పంపమంటూ 1955లో న్యూయార్క్ నుంచి మార్లిన్‌కు ఓ లేఖ రాశాడు స్టెయిన్‌బెక్. భాష, శైలి, చమత్కారం వల్ల పదేపదే వైరల్ అయ్యే ఈ లేఖను ఈమధ్యే ప్యాట్రిక్ ఓషానెసీ అనే వ్యాపారవేత్త 'ఎక్స్'లో పంచుకున్నాడు. దీన్నే శశి థరూర్ ఓ నాలుగేళ్ల కింద షేర్ చేశాడు. అయితే, ఇందులోని శైలి స్టెయిన్‌బెక్‌దే అయినా, నిజంగా ఆయనే రాశాడనేందుకు ఆధారాలు లేవనే సందేహాలూ ఉన్నాయి. స్టెయిన్‌బెక్‌ది కాకపోతే స్టెయిన్‌బెక్ అంతటివాడు ఆవహించి రాసినదై ఉండాలి.

చరిత్రలో కొన్ని అబద్ధాలు ఎంత అందంగా ఉంటాయంటే అవి నిజమైతే బాగుండనిపిస్తుంది. ఒక మహానుభావుడి చేతిరాత కనిపిస్తే, ఒక నియంత రహస్య డైరీ దొరికితే, ఒక గొప్ప కవి ప్రేమలేఖ చేతికి చిక్కితే-- అవి నిజం కాదనే అనుమానమే అన్యాయంగా తోస్తుంది. అందుకే చరిత్రలోని కొన్ని మోసాలు కేవలం మోసాలుగా మిగిలిపోలేదు. సాహిత్యాన్నీ, జర్నలిజాన్నీ, పరిశోధననూ, మనుషుల ఊహాశక్తినీ పరీక్షించిన అద్భుతమైన కథనాలుగా మిగిలిపోయాయి. 1983లో జర్మన్ పత్రిక స్టెర్న్ 1932 నుంచి 1945 వరకు అడాల్ఫ్ హిట్లర్ రాసినట్లుగా చెప్పిన దాదాపు అరవై సంపుటాల డైరీలు దొరికాయని ప్రకటించింది. యుద్ధం చివరి దశలో హిట్లర్ వ్యక్తిగత వస్తువులను తరలిస్తున్న విమానం కూలిపోవడంతో ఆ డైరీలు బయటపడ్డాయని కథనం. కానీ ఫోరెన్సిక్ పరీక్షలు కాగితం, సిరా రెండో ప్రపంచ యుద్ధం తర్వాతివని తేల్చాయి. కోన్రాడ్ కుజావు అనే చిత్రకారుడి సృజనాత్మక మోసం అలా బయటపడింది.

ముందు వాటిని అసలువని ఎందుకు నమ్మారు? అవి నిజమైతే బాగుండనే భావన మనుషులను అమాయకులను చేయడంవల్ల. ఇదే బలహీనత అబ్రహాం లింకన్ ప్రేమలేఖల ఉదంతంలోనూ కనబడుతుంది. 1928లో అమెరికా పత్రిక అట్లాంటిక్ మంత్లీలో 'లింకన్ ద లవర్' పేరుతో ఆన్ రట్లెడ్జ్‌కు లింకన్ రాసినట్టుగా చెప్పిన లేఖలు ప్రచురితమయ్యాయి. కానీ వాటి భాష, శైలి, ఆ కాలపు పదప్రయోగాలు అనుమానాస్పదంగా తోచాక రచయిత్రి విల్మా ఫ్రాన్సిస్ మైనర్ చేసిన సాహిత్య మోసం బయటపడింది. ఇక 18వ శతాబ్దం చివర్లో లండన్‌లో విలియం హెన్రీ ఐర్లాండ్ అనే కవి ఏకంగా షేక్‌స్పియర్ స్వహస్తాలతో రాసిన లేఖలు, అన్నే హాత్‌వేకి రాసిన ప్రేమలేఖలు, కింగ్ లియర్, హామ్లెట్ వంటి రచనల చేతిరాత ప్రతులతోపాటు షేక్‌స్పియర్ సరికొత్త నాటకం 'వార్టిగెర్న్ అండ్ రొవెనా'ను 'కనుగొన్నాడు'. ఇంత కష్టపడి ఎందుకు నకిలీవి సృష్టిస్తారంటే దానికున్న మార్కెట్, సంచలన యావ, సరదా. అంతెందుకు, సాంస్కృతిక వారసత్వపు వెన్నువిరవకుండా భారతదేశాన్ని జయించలేమని ప్రచారంలో ఉన్న 1835 ఫిబ్రవరి 2 నాటి లార్డ్ మెకాలే ప్రసంగం కూడా ఉత్తిదేనని కథనాలు వెలువడ్డాయి. భావజాల పరంగా మెకాలే అలాంటివాడే కావొచ్చుగానీ ఆ లేఖ మీద మాత్రం వివాదం లేకుండా లేదు.

ఇప్పుడు ఇదంతా ఎందుకంటే, స్టీఫెన్ థేలర్ అనే ఏఐ పరిశోధకుడు 'ఎ రీసెంట్ ఎంట్రన్స్ టు ప్యారడైజ్' అనే చిత్రాన్ని డాబుస్ ఏఐ టూల్‌తో గీయించి, ఆ చిత్ర సృష్టికర్తగా దాన్నే అంగీకరించాలని పెట్టుకున్న కాపీరైటు అర్జీని భారత ప్రభుత్వ కాపీరైట్ కార్యాలయం ఇటీవలే కొట్టేసింది. దాన్ని ఒరిజినల్ వర్క్‌గా అంగీకరిస్తూనే, మానవ ప్రమేయం లేని ఈ కళకు కాపీరైట్ ఇవ్వడానికి తిరస్కరించింది. తనను సృష్టికర్తగా చెప్పుకోవడానికి థేలర్ అంగీకరించలేదు. కృత్రిమ నకిలీల కాలంలో ఆ మేరకు ఆయన సహజ అభినందనకు అర్హుడు.

డెల్టా సీఈవోపై మస్క్ ఫైర్..
మీ ఉద్యోగం ఊడుతుంది జాగ్రత్త అంటూ వార్నింగ్!

ఢిల్లీ: ప్రముఖ విమానయాన సంస్థ డెల్టా ఎయిర్‌లైన్స్, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తమ విమానాల్లో వైఫై సేవల కోసం మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌ను కాదని, అమెజాన్‌కు చెందిన 'లియో' శాటిలైట్ వ్యవస్థను ఎంచుకోవడంపై మస్క్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు డెల్టా సీఈవో ఎడ్ బాస్టియన్ తన ఉద్యోగాన్ని కోల్పోతారని హెచ్చరించడం సంచలనం సృష్టిస్తోంది. ఈ వివాదానికి అసలు కారణం డెల్టా సీఈవో ఎడ్ బాస్టియన్, మస్క్ ప్రతిష్ఠపై చేసినట్లుగా చెబుతున్న కొన్ని వ్యాఖ్యలు. ఒక కంపెనీ కార్యక్రమంలో ఉద్యోగులతో మాట్లాడుతూ.. మస్క్‌తో కలిసి పనిచేయడానికి తాము ఇష్టపడలేదని బాస్టియన్ అన్నట్లు ఏవియేషన్ రిపోర్టర్ ఒకరు వెల్లడించారు. "మస్క్ ప్రతిష్ఠ గురించి మీకు తెలిస్తే, ఆయన గురించి బయట చెప్పేవన్నీ నిజాలే" అని బాస్టియన్ వ్యాఖ్యానించినట్లు ఆ రిపోర్ట్ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో మస్క్ దృష్టికి వెళ్లాయి. దీనిపై ఆయన ఘాటుగా స్పందించారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "ఈ నిర్ణయం వల్ల బాస్టియన్ తన ఉద్యోగాన్ని కోల్పోతారు" అని హెచ్చరించారు. అంతటితో ఆగకుండా డెల్టా కనెక్టివిటీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. స్టార్‌లింక్ కనెక్టివిటీ లేనందున, ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థను బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా చేయాలంటే దాన్ని డెల్టా విమానంలో ఉంచడమే సరైన మార్గమని చురక అంటించారు. ఈ నిర్ణయం వల్ల డెల్టా గణనీయమైన సంఖ్యలో కస్టమర్లను కోల్పోవచ్చని ఆయన గతంలోనే హెచ్చరించారు. గత మార్చి నెలలో డెల్టా ఎయిర్‌లైన్స్, అమెజాన్‌తో బహుళ-సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం 2028 నుంచి దశలవారీగా 500 విమానాల్లో అమెజాన్ 'లియో' శాటిలైట్ ఆధారిత వైఫై సేవలను ప్రారంభించనుంది. అయితే, యునైటెడ్ ఎయిర్‌లైన్స్ వంటి అనేక ప్రత్యర్థి సంస్థలు ఇప్పటికే తమ విమానాల్లో వేగవంతమైన స్టార్‌లింక్ సేవలను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో డెల్టా నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. అయితే, తమ నిర్ణయాన్ని డెల్టా సమర్థించుకుంటోంది. ఇది కేవలం వైఫై ఒప్పందం మాత్రమే కాదని, అమెజాన్‌తో తమకున్న విస్తృత భాగస్వామ్యంలో భాగమని స్పష్టం చేసింది. డెల్టా ఇప్పటికే తమ 600 అప్లికేషన్ల కోసం 'అమెజాన్ వెబ్ సర్వీసెస్' (ఏడబ్ల్యూఎస్)ను వినియోగిస్తోంది. భవిష్యత్తులో అమెజాన్ క్లౌడ్, రిటైలింగ్, ప్రైమ్ వీడియో, గేమింగ్ టెక్నాలజీ వంటి సేవలను కూడా ప్రయాణికులకు అందించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని వివరిస్తోంది. అయినప్పటికీ, డెల్టా నిర్ణయంపై విమర్శలు వస్తున్నాయి. మస్క్ స్టార్‌లింక్ ఇప్పటికే వేలాది శాటిలైట్లతో పూర్తిస్థాయి నెట్‌వర్క్‌ను కలిగి ఉండగా, అమెజాన్ 'లియో' ప్రాజెక్ట్ ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. స్టార్‌లింక్‌తో పోలిస్తే అమెజాన్ శాటిలైట్ల సంఖ్య చాలా తక్కువ. ఈ నేపథ్యంలో నిరూపితమైన టెక్నాలజీని కాదని, ఇంకా అభివృద్ధి దశలో ఉన్న వ్యవస్థను ఎంచుకోవడం సరైన వ్యూహం కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, అమెజాన్‌తో భాగస్వామ్యం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని డెల్టా ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ టెక్ యుద్ధంలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో కాలమే నిర్ణయించాలి.

వైఎస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు

తాడేపల్లి : కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు రైతులు. 1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేశారు సదురు రైతులు. లంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని వైఎస్ జగన్‌ను కోరారు రైతులు. రైతుల సమస్యలను, వారి ఆవేదనను విన్న వైఎస్ జగన్.. వారికి అవసరమైన న్యాయం సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. బాధిత రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఇండి కూటమి భేటీలో
దేశ వ్యాప్తంగా నిరసనలకు నిర్ణయం

ఢిల్లీ: ఢిల్లీలో ఇండి కూటమి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల సంఘం పనితీరు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై చర్చించేందుకు ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఈ సమావేశం జరిగింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించేందుకు పార్లమెంట్‌లో తీర్మానం ప్రవేశపెట్టే నోటీసు ముసాయిదాపై కూటమి చర్చించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండి కూటమి నేతలం జిల్లా, కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతాం. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం వరకు పాదయాత్ర నిర్వహిస్తాం. సంస్థలను ఏ విధంగా స్వాధీనం చేసుకుంటున్నారో రాష్ట్రపతికి తెలియజేయడానికి ప్రతిపక్ష నాయకులం అందరం అక్టోబర్ రెండవ వారంలో కలవడానికి అపాయింట్‌మెంట్ కోరుతాం. అక్టోబర్-నవంబర్ నెలల్లో దేశవ్యాప్తంగా ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాము. ర్యాలీల తేదీలు, వేదికలను త్వరలోనే ఖరారు చేస్తాము. నవంబర్ 1న ఢిల్లీలో ఒక భారీ ర్యాలీని నిర్వహిస్తాం. ఓటు చోరీపై రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ చెప్పే మాటలను ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు" అని తెలిపారు. కాగా, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిలిపివేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఓటరు జాబితాల నుంచి పేర్లు తొలగించిన అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని ఇండి కూటమి నేతలు కోరుతున్నారు. కూటమిలో 21 పార్టీలు పాల్గొన్నాయి. గతంలో 23 పార్టీలుగా ఉన్న ఇండి కూటమి నుంచి డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ సమావేశానికి దూరంగా ఉన్నాయి. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సమావేశానికి హాజరుకావడం కాలేదు. ఆయన స్థానంలో ఎంపీలు హరేంద్ర మాలిక్, మొహిబ్బుల్లా నద్వీ పాల్గొన్నారు. సమావేశానికి డీఎంకే దూరంగా ఉన్నప్పటికీ, జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంట్‌లో తొలగింపు తీర్మానం వస్తే మద్దతు ఇస్తామని ఆ పార్టీ ప్రతినిధి టీకేఎస్ ఎలంగోవన్ తెలిపారు.

ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు..
సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి: విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 11 నుంచి 20 వరకు జరగనున్న దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి ప్రసాదాన్ని అందించి, వేదాశీర్వచనం పలికారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లపై చంద్రబాబు ఆరా తీశారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దుమారం..
కాంగ్రెస్‌ను నిలదీసిన కవిత

హైదరాబాద్: తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించడం పూర్తి సామాజిక అన్యాయమని ఆమె ఆరోపించారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డిని, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఇద్దరు అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా కవిత స్పందించారు. "రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లు... రెండు చోట్లా రెడ్డి నేతలకే టికెట్లు... ఇది పూర్తి సామాజిక అన్యాయం కాదా?" అని ఆమె ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉంటుందని, కేవలం ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడం తెలంగాణ ఆత్మగౌరవానికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు.

కిటకిటలాడుతున్న తిరుమల గిరులు..
సర్వదర్శనానికి పోటెత్తిన భక్తులు..

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు కాంప్లెక్స్ వెలుపలి వరకు విస్తరించడంతో తిరుమల గిరులు భక్తజనసందోహంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపిస్తున్నాయి. దర్శన టికెట్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు నిరంతరం సేవలందిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాదం, మంచినీరు, పాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. మంగళవారం ఒక్కరోజే 77,082 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు టీటీడీ గణాంకాలు వెల్లడించాయి. వీరిలో 34,039 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.22 కోట్లుగా నమోదైంది. భక్తుల రద్దీ దృష్ట్యా అందరూ సంయమనం పాటించి, క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

నా ఆస్తులు రూ.1,400 కోట్లు,
అన్నీ చట్టబద్ధమే: డీకే శివకుమార్

కర్ణాటక : తన ఆస్తుల విషయంలో కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి చేస్తున్న ఆరోపణలపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఘాటుగా స్పందించారు. తన ఆస్తులన్నీ చట్టబద్ధంగా సంపాదించినవేనని, ఆదాయపు పన్ను శాఖకు అన్ని వివరాలు వెల్లడించానని స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, కుమారస్వామిపై ఎదురుదాడికి దిగారు. "అవును, ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నాకు రూ.1,400 కోట్ల ఆస్తులు ఉన్నాయి. అవన్నీ చట్టపరిధిలోనే సంపాదించాను. కుమారస్వామి నిరాశ, నిస్పృహలతో ఇలా మాట్లాడుతున్నారు" అని శివకుమార్ అన్నారు. బీజేపీ-జేడీఎస్ కూటమిలో నెలకొన్న అంతర్గత విభేదాలే కుమారస్వామి అసహనానికి కారణమని ఆయన ఆరోపించారు. నైస్ ప్రాజెక్టుపై కుమారస్వామిని శివకుమార్ నిలదీశారు. "ఆయన తండ్రి హెచ్.డి.దేవెగౌడ ఆ ప్రాజెక్టు ఒప్పందంపై సంతకం చేశారు. కుమారస్వామి కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. అప్పుడు ఈ విషయంపై ఎందుకు మౌనంగా ఉన్నారు? గాంధీ అనే వ్యక్తికి టెండర్ కట్టబెట్టాలని ప్రయత్నించి, కోర్టుతో మొట్టికాయలు కూడా తిన్నారు. బినామీ పేర్లతో ఎన్నో లావాదేవీలు జరిగాయి. ఆయనలా నేను పేర్లు చెప్పాలనుకోవడం లేదు" అని విమర్శించారు. ఒక రైతు కుమారుడిగా, పారిశ్రామికవేత్తగా తాను ఆస్తులు సంపాదించడంలో తప్పేంటని శివకుమార్ ప్రశ్నించారు. "నాకు ఆస్తులు ఉండకూడదా? నా పిల్లలు ఆస్తులు కొనకూడదా? చట్టం అనుమతించిన మేరకే అన్నీ చేశాను. కుమారస్వామి ఏమైనా ఐటీ అధికారా? ఆయన దగ్గర సమాచారం ఉంటే ఆదాయపు పన్ను శాఖకు ఇవ్వమనండి" అని సవాల్ విసిరారు. బెంగళూరు-మైసూరు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ (నైస్ రోడ్), బిడది టౌన్‌షిప్ ప్రాజెక్టుల పరిధిలో కుమారస్వామి, ఆయన కుటుంబ సభ్యులకు ఆస్తులు ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. శోభా డెవలపర్స్‌లో రూ.5 కోట్లు పెట్టుబడి పెట్టి దాని విలువను రూ.2,000 కోట్లకు పెంచారన్న ఆరోపణలను కూడా శివకుమార్ తోసిపుచ్చారు. "దివంగత మాజీ సీఎం ఎస్.బంగారప్ప హయాంలో రూ.99,000కు ఒక స్థలం కొన్నాను. ఈ రోజు దాని విలువ రూ.20 కోట్లు. ఇందులో తప్పేముంది? నేను లంచం తీసుకున్నానా? ఏదైనా స్కామ్‌లో దొరికానా? అలాంటిదేమీ జరగలేదు. నాకు ఇలాంటి వందల ఆస్తులున్నాయి" అని వివరించారు. విధానసౌధ మెట్లపై చర్చకు రావాలన్న కుమారస్వామి సవాల్‌పై స్పందిస్తూ, చర్చ జరగాల్సింది అసెంబ్లీలో అని, కావాలంటే ఫ్రీడమ్ పార్క్‌లో బహిరంగ చర్చ పెట్టుకోవచ్చని సూచించారు. దేశవ్యాప్తంగా టోల్‌లను రద్దు చేయలాని ప్రధాని మోదీని కోరే దమ్ము కుమారస్వామికి ఉందా? అని ప్రశ్నించారు. "ఆరోపణలు పార్ట్ 1 మాత్రమేనన్న వ్యాఖ్యలకు, బెదిరింపులకు, స్టింగ్ ఆపరేషన్లకు భయపడను. స్వామీజీల ఫోన్లనే ట్యాప్ చేసిన వారు నన్ను వదులుతారా? ఆయన సీఎంగా ఉన్నప్పుడే నేను భయపడలేదు, ఇప్పుడు భయపడతానా? మా ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను వారు తట్టుకోలేకపోతున్నారు. అసూయకు మందు లేదు" అని శివకుమార్ అన్నారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల కమిషన్, ఈడీ వద్ద ఉన్నాయని, ఏ పెద్ద ఏజెన్సీతోనైనా దర్యాప్తు చేయించుకోవడానికి తాను సిద్ధమని స్పష్టం చేశారు.

దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్ర స్థానంలో ఉంది

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ, అన్నక్యాంటీన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, సంక్షేమ హాస్టళ్లల్లో వసతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్ర స్థానంలో ఉందని సీఎం చెప్పారు. ఐగాట్ కర్మ యోగి ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పించామని... రియల్ టైమ్‌లో పని చేసేలా ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారన్నారు. వివిధ వర్చువల్ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఐఏఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఓరియేంటేషన్ తీసుకుంటూ స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటారో... అదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక తాగునీటి సమస్యను నివారించే విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్ష సందర్భంగా పట్టణాల్లో తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో వర్షాలు పడడంతో పట్టణాల్లో తాగునీటి సమస్య చాలా వరకు తగ్గిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. రాయలసీమలో రెండు మున్సిపాల్టీల్లో కొద్దిపాటి తాగునీటి సమస్య ఉందని.. దాన్ని అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక విశాఖ నగరంలో కూడా గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అయిందని.. తాగునీటి సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు వివరించారు. పట్టణాల్లో కానీ.. పల్లెల్లో కానీ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు పడ్డాయని నిర్లక్ష్యంతో ఉండొద్దని సూచించారు. ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వాములను చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఆసియా క్రీడల్లో ఆర్చర్ చికితకు ఒకేరోజు
రెండు స్వర్ణాలు.. సీఎం రేవంత్ రెడ్డి అభినందన

హైదరాబాద్: ఆసియా క్రీడల్లో ఒకే రోజు రెండు స్వర్ణ పతకాలు సాధించి సత్తా చాటిన తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితా రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. తన అద్భుత విజయంతో చికిత తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని, రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని కొనియాడారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేస్తూ, చికిత పట్టుదల, నిరంతర సాధన, దృఢ సంకల్పం యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఆమె ప్రతిభను గుర్తించి వెన్నంటి నిలిచిన తల్లిదండ్రులకు, శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన చికిత.. ఆసియా క్రీడల్లో కాంపౌండ్ ఉమెన్స్ టీమ్, మిక్స్‌డ్ టీమ్ విభాగాల్లో స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది. ముఖ్యంగా, మిక్స్‌డ్ టీమ్‌లో తన భాగస్వామి సాహిల్ జాదవ్‌తో కలిసి సాధించిన ఈ విజయంతో ఆమె 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం విశేషం. ఈ విజయం తెలంగాణ క్రీడా రంగంలో నూతనోత్సాహాన్ని నింపింది.

మహిళల కోసం భవిష్యత్తులో ఏసీ బస్సులు కొంటాం

విజయవాడ: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది. 26,401 మందికి ఇళ్ల పట్టాలు అందిస్తున్నాం. గత వైకాపా పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. కొందరు నేతలు మీ భవిష్యత్తుతో ఆటలాడుకున్నారు. గత ప్రభుత్వం భూ సర్వే పేరుతో ప్రతి ఊరిలో వివాదాలు సృష్టించింది. మీ ఆస్తులపై, పాస్‌బుక్‌లపై వారి బొమ్మలు వేసుకున్నారు. మేం మాత్రం ప్రభుత్వ రాజముద్రతో పాస్‌బుక్‌లు, పట్టాలు ఇస్తున్నాం. వైకాపా పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడా గమనించాలి. మొన్న విశాఖలో, నిన్న మంగళగిరిలో నేడు విజయవాడలో పేదలకు పట్టాలు ఇవ్వడం జీవితంలో మర్చిపోలేను. మొత్తం 60 వేల మందికి పట్టాలు ఇచ్చాం. దీని విలువ సుమారు రూ.52 వేల కోట్లు. ఇవాళ పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరుగుతోంది. పేదల చిరకాల వాంఛ నెరవేర్చాం. వారు ఆనందంగా ఉండటమే నిజమైన అభివృద్ధి. ఈ ఆస్తిని అమ్ముకోవద్దు, భవిష్యత్తు కోసం ఉంచుకోండి. 108 ఏళ్ల నుంచి ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే మూడు పార్టీలు కలిశాయి. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. మహిళల కోసం భవిష్యత్తులో ఏసీ బస్సులు కొంటాం" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి
త్వరగా అనుమతులు ఇప్పించాలి

మొదటి పేజి తరువాయి

బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో జల్ శక్తి మంత్రి పాటిల్ గారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ౦152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి ౨ కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని వివరించారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్తు వినియోగం, విద్యుత్తు వ్యయం తగ్గుతుందని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకం, సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు , గౌరవెల్లి రిజర్వాయర్‌కు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని తెలిపారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న టెలిమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని పాటిల్ ని ముఖ్యమంత్రి కోరారు. మొదటి దశ టెలిమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ. 4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొదటి దశ టెలిమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

రబీ సీజన్ కు పంటల మద్దతు ధర
పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం

ఢిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లో ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురానున్నారు. ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అందుబాటులోకి తెస్తారు. అంబులెన్సులు, అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించనున్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలను టెక్నాలజీతో గుర్తించనున్నారు.

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

రబీ సీజన్ కు పంటల మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం, 2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఆరు రబీ పంటల కనీస మద్దతు ధరలను (మీస్రా) పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కుసుమకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.675, ఆవాలు-రాప్‌సీడ్‌కు రూ.413 చొప్పున పెంచింది. మసూర్ పప్పుకు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 పెంపు లభించింది. పెరిగిన ధరలతో గోధుమ మీస్రా రూ.2,610, శనగ రూ.5,958, మసూర్ రూ.7,390, ఆవాలు రూ.6,613, కుసుమ రూ.7,215, బార్లీ రూ.2,286కు చేరింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యమని కేంద్రం వెల్లడి. గ్రీన్ ఎనర్జీ కారిడార్-3కు కేంద్ర కేబినెట్ ఆమోదం. రూ.1,86,405 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ పథకం ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక విద్యుత్‌ను గ్రిడ్‌లోకి అనుసంధానం. 50 గిగావాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు . 2032-33 ఆర్థిక సంవత్సరం నాటికి పథకాన్ని పూర్తి చేయాలని లక్ష్యం. కేంద్ర ఆర్థిక సాయం రూ.54,082 కోట్లు. విద్యుత్ ప్రసార ఖర్చులను తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం పెంచేందుకు ఈ పథకం దోహదం.

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ
ప్రచారం జరుగుతున్న వేళ... మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!

హైదరాబాద్: వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు


రామ్మోహన్‌రెడ్డి


సర్వోత్తమ్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ శాసనమండలికి త్వరలో జరగనున్న పట్టభద్రుల కోటా ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది. మహబూబ్ నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని ఎంపిక చేశారు. వీరి ఎంపికకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. ఈమేరకు ఢిల్లీలోని ఏఐసీసీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. సామ రామ్మోహన్ రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా. ఈయన టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ ఛైర్మన్‌గా, ముఖ్య అధికార ప్రతినిధిగా పని చేశారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, అలాగే యూత్ కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పని చేశారు. 2017లో లీగల్ సెల్ ఉపాధ్యక్షుడిగా, 2019లో అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించారు. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిది సూర్యాపేట జిల్లా. ఈయన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు. యూత్ కాంగ్రెస్ రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. నల్లగొండ జిల్లాలోనూ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరించారు. ఏఐసీసీ మెంబర్ అయిన సర్వోత్తమ్ రెడ్డి యూత్ కాంగ్రెస్‌లో పలు హోదాల్లో పనిచేశారు.

జనగామలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

హక్కులపై అవగాహనతోనే

సమానత్వ సమాజం సాధ్యం

రామగుండం, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, సామాజిక న్యాయం, వివక్షకు వ్యతిరేకంగా చట్టపరమైన రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవంతో జీవించే అవకాశం ఉండాలి. కులం, మతం, లింగం, ప్రాంతం, ఆర్థిక పరిస్థితి తదితర కారణాలతో ఎలాంటి వివక్షకు గురికాకుండా ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ పరిరక్షణ కల్పిస్తోంది. ఈ విషయాలను ప్రజలకు వివరించేందుకు పౌర హక్కుల దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోంది. హక్కులతో పాటు బాధ్యతలూ ముఖ్యం పౌర హక్కుల గురించి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తించాల్సిన అవసరం ఉంది. ఓటు హక్కును వినియోగించడం, చట్టాలను గౌరవించడం, ఇతరుల హక్కులను గౌరవించడం, ప్రజా ఆస్తులను పరిరక్షించడం, సామాజిక వివక్షను ప్రశ్నించడం వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలు అర్హులైన వారికి అందేలా చూడటం, తమ హక్కులకు భంగం కలిగినప్పుడు చట్టపరమైన మార్గాలను ఆశ్రయించడం వంటి అంశాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించడం అవసరం. రాజ్యాంగ విలువల పరిరక్షణే లక్ష్యం భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి ప్రాథమిక విలువలను కల్పించింది. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పౌరులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలి. తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రజా పాలనలో స్వేచ్ఛ, ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలకు ప్రాధాన్యతను ప్రస్తావిస్తోంది. జనగామలో నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, వాటిని బాధ్య తాయుతంగా వినియోగించుకోవాలని, సమాజంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా సమానత్వ భావనతో ముందుకు సాగాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. "హక్కులపై అవగాహన -- బాధ్యతలపై నిబద్ధత -- సమానత్వ సమాజం" అనే సందేశంతో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి షెడ్యూల్ క్యాస్ట్ నుండి వసతి గృహ సంక్షేమ అధికారి మరియు జనగామ కార్పొరేటర్ శ్యామణి,, రమేష్ ఎస్సీ ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నెంబర్ కవంపల్లి సతీష్ దీప్రారామగుండము.ఇంచార్జ్ జనగామ లింగయ్య కాంగ్రెస్ నాయకులు అడబాత్తుల మల్లేష్ అంబేద్కర్ సంగం అధ్యక్షులు జనగామ రాయాలింగు బ్రూ× నాయకులు ౦ రమేష్ కుమార్ గ్రామనాయకులు మేకల రాయాలింగు భీముని తిరుపతి జనగామ మల్లేష్ జనగామ కృష్ణమ రాజు అరెళ్ల రవితేజ బండారి లింగయ్య శు ౦కరి శెంకర్ భీమా శెంకర్

చిన్నారులే వక్తలు....తల్లిదండ్రులు ప్రేక్షకులు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గ్రేట్ : స్థానిక నారాయణ స్కూల్ లో 1,2 వ తరగతి విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించెడం జరిగినది.విద్యార్థులు నేర్చుకున్న అంశాలను, వారి నైపుణ్యాన్ని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వివరించడం జరిగినది.విద్యార్థులలో న్యాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వసన్ని పెంపోందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం అని పేర్కొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ డీజీమ్ వెంకటరమణ రెడ్డీ, ఈ ఛాంప్స్ ఆర్ ఓ డి స్వాతి లక్ష్మి, ఏజి ఏం శ్రీనివాస్ రెడ్డీ, కోఆర్డినేటర్ సునీత రాజ్ ప్రిన్సిపాల్ దివ్యరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ అనూష, ప్రవళిక మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి.

సర్ ప్రక్రియను నిలిపివేసి..తొలగించిన అర్హుల ఓట్లను పునరుద్ధరించాలి

క్టోబర్ 1న వామపక్షాల ఆధ్వర్యంలో నల్లగొండ లో నిరసన.

సిపిఐజిల్లా కార్యదర్శిఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం.. సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. : ఓటు హక్కు పరిరక్షణలో ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను తక్షణమే నిలిపివేసి, అర్హులైన పౌరుల ఓట్లను పునరుద్ధరించాలని సిపిఐజిల్లా కార్యదర్శి, ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం, సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి సర్ ప్రక్రియను నిలిపివేయాలని, తొలగించబడిన అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని, ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలని, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 1న నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో వామపక్ష,ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.బుధవారం నల్లగొండలోని సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దుమ్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని,దానిని ఏ కారణంతోనూ అన్యాయంగా హరించరాదని నాయకులు అన్నారు.సర్ పేరుతో ఓటర్ల జాబితాల సవరణ చేపడుతూ అర్హులైన పౌరుల పేర్లు తొలగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపించారు.ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని వారు పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్,కేరళ రాష్ట్రంలో ఓట్లను తొలగించి బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన నివేదికలను వారు ప్రస్తావించారు.ఇలాంటి పరిణామాలు ఎన్నికల సంఘం నిర్ణయ ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నాయని అన్నారు.తెలంగాణలో సర్ ప్రక్రియలో భాగంగా వివిధ కారణాలతో భారీ సంఖ్యలో ఓటర్ల వివరాలు పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు.నల్లగొండ జిల్లాలోనూ సుమారు 2లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణ చేపడుతున్నారని, తమకు అందిన సమాచారం ప్రకారం సుమారు 45 వేల మందికి నోటీసులు అందినట్లు వారు తెలిపారు. మిగిలిన వారికి నోటీసులు అందకపోవడం, విచారణ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు .ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లొడంగి శ్రవణ్ కుమార్, సిపిఐ (ఎం) జిల్లా నాయకులు హషం, పుచ్చాకాయల నర్సిరెడ్డి, నల్పరాజు సైదులు, టిజెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, టి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

నారాయణపేట సెప్టెంబర్ 30:నారాయణపేట మండలం : ఏక్లాస్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహ కారాన్ని ఉపయోగించుకుని మంచి గా చదువుకుని తల్లిదండ్రు ల ఆశయాలను నెరవేర్చా లని గ్రామానికి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలని సూచించారు.ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బి. ఇంద్రమ్మ, పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫీజులను వెంటనే తగ్గించాలి

పి డి ఎస్ యు

నారాయణపేట సెప్టెంబర్ 30:డిగ్రీ సెమిస్టర్ ఫీజులను తగ్గించాలని పి.డి.ఎస్.యు కాలేజ్ కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ముందు బుధవారం పి ది ఎస్ యు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లా డుతూ గత నాలుగైదు సంవత్సరాల నుంచి డిగ్రీ సెమిస్టర్ ఫీజులను అధికం గా పెంచుతున్నారని వారు అన్నారు. అంతకు ముందు ఒక సెమిస్టర్ కి బి ఏ వారికీ 600-700 రూపాయల వరకు ఉండి బి జెడ్ సి, బీకాం కోర్స్ వారికి 800-900 లేదా 1000 వరకు ఉండేదన్నారు. ఈ డిగ్రీ కళాశాల పాలమూరు యూనివర్సిటీ కిందకి ఉండ దంతో విద్యార్థులతో అధిక సెమిస్టర్ వసూలు చేస్తున్నా రని దానివల్ల అనేక డబ్బు లు పాలమూరు యూనివ ర్సిటీ కి చేరుకోగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరి యల్ ప్రభుత్వ డిగ్రీ కళాశా ల అభివృద్ధి కోసం ఎలాంటి నిధులని ఇవ్వలేదని అన్నారు. దీనివల్ల కళాశాల లో అనేక సమస్యలతో కొట్టుమిట్టాలుతున్న పరిస్థి తి ఉందని అన్నారు. అంతే కాకుండా విద్యార్థులతో బయోమెట్రిక్ ఫీజును తీసు కొని మోసం చేస్తున్నారని అన్నారు. ఒకొక్క విద్యార్థి తో బయోమెట్రిక్ ఫీజు 200 రూపాయలు వసూలు చేయడం సరైనది కాదని వారు మండి పడ్డారు. అస లు ఆ బయోమెట్రిక్ ఫీజు రూపాయలను దేనికోసం ఉపయోగిస్తున్నారో కూడా తెలియట్లేదు అని అన్నా రు. ఇది పూర్తిగా విద్యార్థుల ను మోసం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. అంతేకాకుండా రీకౌంటింగ్ పేరుతో ఒక్కో సబ్జెక్టుకి 300 రూపాయలు తీసుకోవడం ఇది పెద్ద అన్యాయం అని అన్నారు. వీటిని వెంటనే తగ్గించకపోతే విద్యార్థుల తో కలిసి ధర్నాలు చేపట్ట దం కోసం వెనకాడ బొమ్మ ని వీలైతే పాలమూరు యూనివర్సిటీ ముందు విద్యార్థితో కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు కాలేజ్ కమి టీ నాయకులు ఇవరాజ్, శివ,శ్రీను,శ్రీకాంత్,చంద్రకళ,కళ్యాణి,అక్షత తో పాటు కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

జీవో నెం.3కు ప్రత్యామ్నాయ రాజ్యాంగబద్ధ విధానం తీసుకురావాలి

భూక్య రవి నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి

లోకల్ గైడ్ సెప్టెంబర్ 30 బయ్యారం : మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో తెలంగాణ ప్రభుత్వం కూడా గిరిజనుల ఉపాధి హక్కుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఏజెన్సీ, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజన యువత ఉపాధి అవకాశాల పరిరక్షణ కోసం జీవో నెం.3కు చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ విధానాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 జనవరి 10న జారీ చేసిన +.ా.వీం.చీశీ.3 ద్వారా షెడ్యూల్ ప్రాంతాల్లోని పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులను స్థానిక షెడ్యూల్ తెగ అభ్యర్థులతో భర్తీ చేసే విధానం అమలులోకి వచ్చింది. అయితే 2020 ఏప్రిల్ 22న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ 100 శాతం రిజర్వేషన్‌ను రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొంటూ రద్దు చేసింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెం.3 ద్వారా గతంలో లభించిన ప్రయోజనాలను సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ చట్టపరమైన మార్గాలను పరిశీలిస్తోంది. 2026 జూలైలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన సంఘాలతో చర్చలు జరిపి, గిరిజనుల ఉపాధి, రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆగస్టు 2026లో జీవో నెం.3కు ప్రత్యామ్నాయ విధానాన్ని త్వరలో తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రకటించారు. అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రాజ్యాంగబద్ధమైన చట్టపరమైన విధానాన్ని రూపొందించాలి అని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ డిమాండ్ చేశారు.జీవో నెం.3 రద్దు అనంతరం ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన యువతకు ఎదురవుతున్న ఉపాధి అవకాశాల సమస్యను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. గిరిజనుల విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రక్షణ కల్పించే విధంగా కొత్త విధానం ఉండాలని అన్నారు.జీవో నెం.3ను యథాతథంగా పునరుద్ధరించడం సాధ్యమా అనే అంశం కంటే, సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి గిరిజనులకు గరిష్ఠ ప్రయోజనం కలిగించే రాజ్యాంగబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని రూపొందించడం అవసరం అని గిరిజన నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై గిరిజన సంఘాలు, న్యాయ నిపుణులు, సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా అభివృద్ధి, సామాజిక భద్రతకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోగ్ల కోటయ్య తాటి వెంకటేశ్వర్లు అజయ్ నాయక్ భూక్య శేఖర్ నాయక్ చింతల నాగయ్య తదితరులు పాల్గొన్నారు

ఆసియా ఒలంపిక్స్ లో స్వర్ణ పథకాల పట్ల నామా జీ హర్షం

నారాయణపేట సెప్టెంబర్ 30 : ఆసియా ఒలంపిక్స్ లో భారత్ క్రీడాకారులు ఒకే రోజు నాలుగు స్వర్ణ పథకా లను సాధించడం పట్ల కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.మిక్సుడ్ షూటింగ్ లో రెండు బంగారు పతకా లు,పురుషుల జట్టు సైతం బంగారు పతకం సాధించ డం భారత క్రీడాకారులు పతకాల జాబితాలో దూసు కు పోతుండడం హర్షణీయ మన్నారు.పతకాలు సాధిం చిన క్రీడాకారులకు అభినం దనలు తెలిపారు.ప్రధాని నరేంద్రమోడీ క్రీడాకారులకు మంచి ప్రోత్సాహం అందిస్తు న్నారని దాంతో క్రీడాకారు ల్లో ఉత్సాహం పెరిగిందన్నా రు.క్రీడాకారులకు యావత్ దేశ ప్రజలు మద్దతు పలికి ఒలంపిక్స్ లో అగ్రస్థానంలో నిలుపాలని కోరారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న
ఈ సి జ్ఞానేశ్ కుమార్ ను బర్త్ రఫ్ చేయాలి

లోకల్ గైడ్ సెప్టెంబర్ 30 మహబూబాబాద్ : సర్ ప్రక్రియను వెంటనే నిలిపి వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేంద్ర బీజేపీ ప్రభుత్వ తోత్తులా వ్యవహరిస్తు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే భర్త్ రఫ్ చే యాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు మరిపెడ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ తో సిపిఐ శ్రేణులు నిరసన ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం లో మెజారిటీ సభ్యుల నిర్ణయాన్ని బేకాతర చేస్తూ ఏకపక్ష నిర్ణయాలతో సి ఈ సి జ్ఞానేష్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్ట పాలు చేస్తూ, సర్ ప్రక్రియను ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడానికి ఉపయోగిస్తూ, రకరకాల కోర్రీలతో లక్షలాది ఓట్లు గల్లంతు అయ్యే విధంగా ప్రతిపక్ష పార్టీలు ఆయా రాష్ట్రాలలో అధికారం కోల్పోవడానికి కారణమై, బిజెపికి తొత్తులా వ్యవహరిస్తు, కోట్లాదిమంది ప్రజలను అభద్రతా భావానికి, తీవ్ర ఆందోళనకు గురిచేసే సర్ ప్రక్రియను వెంటనే ఆపేసి, జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుండి భర్త రఫ్ చేయాలని, తొలిగించిన 13కోట్ల ఓటర్ల ను వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగని బాలకృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలేపాక వెంకన్న అంజి, పి వెంకన్న, వీరన్న, హనుమంతు, కలగూర నాగరాజు, వీరన్న, సత్యం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

వీరన్న కుటుంబాన్ని పరామర్శించి 5000/-రూపాయలు
ఆర్థిక సహాయం చేసిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

లోకల్ గైడ్ సెప్టెంబర్ 30మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా గ్రామం రాజోలులో కురవి మండల పార్టీ మాజీ అధ్యక్షులు తోట లాలయ్య నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం హరిదాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బాలు తండాకు చెందిన భూక్య వీరన్న ఇటీవల మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న లిమాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ నేడు వీరన్న నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు రాజోలు గ్రామానికి చెందిన పేరుంబుధుర్ నారాయణ స్వామి ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి చేరుకొని నారాయణ స్వామి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు తోట లాలయ్య, స్థానిక సర్పంచ్ భూక్య శోభన్ బాబు, ఉప సర్పంచ్ ఇస్లావత్ రాజు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు బాణోత్ వీరన్న, మాజీ సర్పంచ్ యస్కె మస్తాన్, ఐలి నరహరి గౌడ్, బొడ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ భద్రు, కౌసల్యాదేవిపల్లి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, ధారావత్ వెంకన్న, భూక్య సంగ్య, సుందర్ లాల్, గోపాల్, వసంతరావు, సురేష్, రాంబాబు, రామ్మూర్తి,బస్వ వీరేశ్,సత్యనారాయణ, పాశం,వెంకన్న,పడాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో
చేరికలు ప్రజా పాలన అభినందనీయం...

కొందుర్గ్ మండలంలో కాంగ్రెస్ లోకి చేరిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు.....

అబివృద్ధి సంక్షేమ పథకాల్లో ప్రజా పాలన భేష్

ఎమ్మెల్యే శంకరన్న అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ క్యాడర్..

లోకల్ గైడ్ న్యూస్ 30 కొందుర్గ్ : షాద్ నగర్ నియోజకవర్గంలోని, కొందుర్గ్ మండల కేంద్రంలో. బిఆర్ ఎస్ కార్యకర్తలు నేడు కాంగ్రెస్ లో చేరారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు ఆకర్షితులై...వారు షాద్ నగర ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామగాళ్ల రామస్వామ ,గుడిసె హేమంత్, రామగాళ్ల ఆనంద్ కుంటోళ్ల రమేష్,బొరిగె సామేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరడం జరిగింది.వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఏ,యం పి చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్,, దామోదర్ రెడ్డి,మండల అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి,.జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి,డైరెక్టర్ మామయ్య, ఎస్సెసెల్ ఛైర్మన్ బొరిగే నరేందర్,జిల్లా కార్యదర్శి గోవర్ధన్ గౌడ్.కాడిగళ్ళ గల్లా మహేందర్, బోరెగా యాదయ్య, మాజీ సర్పంచ్ కావలి యాదయ్య , గోపాల్. పాల్గొన్నారు..

యువ సారధ్యానికి పట్టం గట్టిన కాంగ్రెస్ అధిష్టానం..

కొందుర్గ్ కాంగ్రెస్ కంచు కోటకు కలిసి పనిచేస్తున్న కాంగ్రెస్ క్యాడర్..బి ..లి

కొందుర్గు గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాడిగల్లా మహేంద్రనాథ్ నియామకం

ఎమ్మెల్యే శంకరన్న సారధ్యంలో కాంగ్రెస్ లో దూసుకు పోతున్న యువ సైన్యం..

లోకల్ గైడ్ న్యూస్ 30 కొందుర్గ్ : కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీలో నూతన కమిటీ నియామకాలతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కొందుర్గు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కడిగల్లా మహేంద్రనాథ్ ఓబీసీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా రామకృష్ణ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కె. పద్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా అజమత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన నియామక కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనిత జితేందర్, దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదిక్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, డీసీసీ కార్యదర్శులు గోవర్ధన్ గౌడ్, అంజిరెడ్డి, జీబీ కృష్ణ, సర్పంచులు, మాజీ సర్పంచులు ఫాయిం, కావలి యాదయ్య, పెంటయ్య, బోరేగా నరేందర్, దుర్గని శ్రీను, నర్సింలు, జార్జ్ రెడ్డి, బోరేగా యాదయ్య, గోపాల్, మనయ్య, ప్రసాద్, గుడి చైర్మన్ కృష్ణయ్య, షిర్పా మల్లయ్య, జిల్లెల ప్రవీణ్, వేణు, లక్ష్మయ్య కావలి, నరేందర్ గౌడ్, వెంకటేష్, రామస్వామి, అమర్, శ్రీనివాసరెడ్డి, బొట్టు శ్రీను, రాజేందర్, చినరాజ్ తదితర మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయికి ఎ.జి.హెచ్.ఎస్ పెదగొల్లగూడెం విద్యార్థినుల ఎంపిక

లోకల్ గైడ్ న్యూస్ : పెదగొల్లగూడెం: పెదగొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అండర్--17 విభాగంలో వాలీబాల్‌కు కారం సాయినీరజ, యలం తరంగిని (10వ తరగతి), కబడ్డీకి మిచ్చా ఇందు (10వ తరగతి), డిస్కస్ త్రోకు పాయం యోగితాశ్రీ (10వ తరగతి) ఎంపికయ్యారు. అండర్--14 విభాగంలో 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో బడే హర్షిత, బడే హర్షిని ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. 200 మీటర్ల పరుగు విభాగంలో తుర్ష అక్షర ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఖో-ఖోలో కుర్సం కీర్తన ఎంపికయ్యారు. విద్యార్థినుల ఈ విజయాన్ని అభినందిస్తూ ఎ జి హెచ్ ఎస్ పెదగొల్లగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్ప కేశవరావు, ఉపాధ్యాయులు రోజారాణి, తిరుపతమ్మ, బుచ్చిబాబు, కృష్ణయ్య, రామారావు, భారతి, ఉమాదేవి, సౌజన్య, ఫిజికల్ డైరెక్టర్ రాజు, అలాగే కవిత, ధనలక్ష్మి, గౌతమి విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జిల్లా స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినుల విజయానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయికి ఎ జి హెచ్ ఎస్ పెదగొల్లగూడెం విద్యార్థినుల ఎంపికపెదగొల్లగూడెం:ఎ జి హెచ్ ఎస్ పెదగొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.అండర్--17 విభాగంలో వాలీబాల్‌కు కారం సాయినీరజ, యలం తరంగిని (10వ తరగతి), కబడ్డీకి మిచ్చా ఇందు (10వ తరగతి), డిస్కస్ త్రోకు పాయం యోగితాశ్రీ (10వ తరగతి) ఎంపికయ్యారు.అండర్--14 విభాగంలో 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో బడే హర్షిత, బడే హర్షిని ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. 200 మీటర్ల పరుగు విభాగంలో తుర్ష అక్షర ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఖో-ఖోలో కుర్సం కీర్తన ఎంపికయ్యారు. విద్యార్థినుల ఈ విజయాన్ని అభినందిస్తూ ఏ జి హెచ్ ఎస్ పెదగొల్లగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్ప కేశవరావు, ఉపాధ్యాయులు పి . రోజారాణి, పి. తిరుపతమ్మ, పి. బుచ్చిబాబు, టి. కృష్ణయ్య, ఏ. రామారావు, కె. భారతి, వై . ఉమాదేవి, ఎ. సౌజన్య, ఫిజికల్ డైరెక్టర్ +. రాజు, అలాగే +. కవిత, వై. ధనలక్ష్మి, ఈ. గౌతమి విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జిల్లా స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినుల విజయానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు..

అంగన్వాడీ, ఆశా వర్కర్లకు ఘన సన్మానం.

బీజేపీ కురవి పార్టీ కార్యకర్తలు

లోకల్ గైడ్ సెప్టెంబర్ 30 కురవి : మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనా ప్రస్థానంలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా కురవి మండలం నల్లేల గ్రామంలో అంగన్ మిలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శేషగాని సరిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గద్దల సరోజిని మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పౌష్టికాహారం కోసం అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వారి సేవలను గుర్తించి సన్మానించడం సంతోషకరమని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తల పాత్ర కీలకమన్నారు. జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ పిట్టల భవ్యశ్రీ మాట్లాడుతూ మహిళా సాధికారత, బాలల సంక్షేమం కోసం సేవలందిస్తున్న మహిళా అంగన్వాడీ టీచర్లను ఆశ వర్కర్లను గౌరవించడం అభినందనీయమన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు కిషన్ నాయక్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు సమాజ సేవకులను గుర్తించి గౌరవించడం పార్టీ కార్యకర్తల బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు, మండల ప్రధాన కార్యదర్శులు జిన్నె క్రిష్ణ, కోనతం వెంకటేష్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు నిమ్మశెట్టి సత్యం, సీనియర్ నాయకుడు కోనతం పెంటయ్య, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణకారుల హక్కుల కోసం శంఖారావం

అక్టోబర్ 24న సరూర్‌నగర్‌లో భారీ బహిరంగ సభ..

ఆమనగల్లు స్వర్ణకారులు

కుటుంబ సమేతంగా తరలిరావాలి

రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి పిలుపు

లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 30 : స్వర్ణకారుల హక్కులు, సంక్షేమం, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 24న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న స్వర్ణకార శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో స్థానిక స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయనతో పాటు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం సంతోష్‌చారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాఘవాచారి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అక్టోబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే శంఖారావం సభకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు మంత్రులు, ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రధాన డిమాండ్లు ఇవే.. ప్రభుత్వం ప్రత్యేక స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. 217 జీవో అమలుపై స్పష్టత ఇవ్వాలి. 50 సంవత్సరాలు దాటిన ప్రతి స్వర్ణకారునికి నెలకు రూ.5 ేల పింఛన్ అందించాలి. బంగారం మదింపు అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.స్వర్ణకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించే దిశగా నిర్వహిస్తున్న ఈ శంఖారావం సభకు ఆమనగల్లు మండలంలోని స్వర్ణకారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కోరారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మండల స్వర్ణకార సంఘం నాయకులు, సభ్యులు సభకు కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చి విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు. సంఘ నాయకుల హాజరుస్థానిక సంఘం అధ్యక్షుడు రాముచారి, ప్రధాన కార్యదర్శి చింతోజు రవికిరణ్‌చారి, కోశాధికారి కాసోజు జగదీశ్వరచారి, మాజీ అధ్యక్షులు పోలోజు బ్రహ్మం, మహేశ్వరం శ్రీనివాసచారి, సుదర్శన్‌చారి, జగదీశ్వరచారి, సురేష్‌చారి, చంద్రమౌళిచారి, ప్రవీణ్‌చారి, రఘుచారి, జగన్, సంతోష్, వెంకటేష్, చందు, రామకృష్ణ, ఉదయ్, పోలోజు స్రవి శ్రీనివాస్‌చారి, సాంబమూర్తి, సువర్ణచారి, బ్రహ్మం, లక్ష్మణ్, లక్ష్మీపతి, బాలాజీ తదితర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌ను మించేలా యాచారం అభివృద్ధి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

అధికారులకు ఎమ్మెల్యే హెచ్చరికలి

ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు..

జవాబుదారీతనంతో పనిచేయాలి

ఫార్మా బాధిత రైతులకు పూర్తి న్యాయం చేస్తాం

మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష

ఇబ్రహీంపట్నం/యాచారం సెప్టెంబర్30 (లోకల్ గైడ్) : యాచారం మండలాన్ని హైదరాబాద్ నగరానికి దీటుగా, అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఆయన అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పథకాల అమలు తీరును పరిశీలించిన ఆయన, కొందరు అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్హులకే సంక్షేమం అందాలి అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పనుల నిమిత్తం వచ్చే సామాన్యులను ఇబ్బందులకు గురిచేయకుండా పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చాలని ఆదేశించారు. అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదని, వాటిని సద్వినియోగం చేస్తూ ఫలితాలను ప్రజలకు అందించాల్సిన గురుతర బాధ్యత యంత్రాంగానిదేనని స్పష్టం చేశారు. ఫార్మా బాధితులకు అండగా ఉంటాం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్మా సిటీ పేరిట రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని మల్‌రెడ్డి విమర్శించారు. గత పాలకులు ఎకరానికి కేవలం రూ.8 లక్షలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయమైన పరిహారంతో పాటు సుమారు కోటిన్నర విలువైన ప్లాట్లను అందజేసి ఆదుకుంటోందని తెలిపారు. భూములు కోల్పోయిన అసైన్డ్, కబ్జాదారులైన రైతులందరికీ తప్పకుండా పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మాధవరావు, తహసిల్దార్ అయ్యప్ప, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

హెచ్ సి ఏ అండర్-15 రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్‌లో శ్రీనిధి కి చోటు

నారాయణపేట, సెప్టెంబర్ 30 :నారాయణపేటలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశా ల లో 9వ తరగతి చదువు తున్న ప్రతిభావంతమైన క్రికెట్ క్రీడాకారిణి జె. శ్రీనిధి, హైదరాబాద్ క్రికెట్ అసోసి యేషన్ (హెచ్ సి ఏ) అండర్-15 బాలికల రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్‌కు ఎంపి కై పలువురి మన్ననలు పొందుతున్నారు. బుధవా రం పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్, వైస్ ప్రిన్సిపాల్ రవి, విద్యార్థిని శ్రీనిధి ని అభినం దిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూచిన్న వయసులోనే క్రికెట్‌లో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయి ఎంపికకు చేరుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు మరియు నారాయణపేట క్రికెట్ వర్గాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో నూ ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నా రు. భవిష్యత్తులో శ్రీనిధి మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తల్లి దండ్రులకు, నారాయణ పేటకు మంచి పేరు తీసు కురావాలని ఆకాంక్షించారు. శ్రీనిధి సాధించిన ఈ ఘనత నారాయణపేటలోని ఇతర బాలికలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందనిఅన్నారు.

చిరు వ్యాపారులకు అండగా షాపింగ్ కాంప్లెక్స్

ఎమ్మెల్యే హామీతో కోర్టు కేసుల ఉపసంహరణ

త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తాం: కాంగ్రెస్ నాయకులు

లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 30 : ఆమనగల్లు పట్టణంలోని చిరు వ్యాపారులందరికీ న్యాయం జరిగేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన కోర్టు కేసులను ఎమ్మెల్యే హామీతో చిరు వ్యాపారులందరూ కలిసి ఉపసంహరించుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చిరు వ్యాపారులకు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో సమస్య పరిష్కారం కాకుండా కేసులు కొనసాగాయని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిరు వ్యాపారులతో సమావేశమై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో కేసులను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. అతి త్వరలోనే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శ్రీకారం చుడతామని వారు ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ఆమనగల్లు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేసేలా ఆరోపణలు చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.సమావేశంలో కౌన్సిలర్ అనిత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మండ్లి రాములు, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ అనిత విజయ్ నాయక్, ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, నాయకులు పర్వతాలు, గాజుల శ్రీను, కాలే మల్లయ్య, బాబా, సురేష్, ఎంగలి ప్రసాద్, ఒగ్గు మహేష్, వెంకటేశ్‌రెడ్డి, అండెకార్ రాజు, ఆలీం, కొండల్‌రెడ్డి, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, రాఘవేందర్, శ్రీను నాయక్, ఫిరోజ్, కొప్పు శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

యు పి ఐ చెల్లింపు పై ఛార్జీలు ప్రజానికానికి విషత్ లో భారం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. : కె.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో యు.పి.ఐ చెల్లింపుల పై చార్జీలు - పర్యవసణాలు అనే అంశం పై అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. హదస రాణి అధ్యక్షతన జరిగిన సెమినార్ కు ప్రధాన వక్తగా పాల్గొన్న అక్కెనపల్లి మీనయ్య మాట్లాడుతూ యు.పి.ఐ చెల్లింపుల పై చార్జీలు ప్రజానికానికి భవిష్యత్ లో భారం అవుతుందన్నారు. యు.పి.ఐ చెల్లింపుల నిర్వహణకు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ అఫ్ ఇండియా పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నదని ఈ చార్జీల ద్వారా వచ్చే ఆదాయంతో పేమెంట్ వ్యవస్థను మరింత సమర్థవంతగా రూపకల్పన చేయవచ్చుననే ప్రభుత్వ వాదనలో అర్థం లేనిదని డిజిటల్ పేమెంట్ అందరికి అలవాటులోకి తెచ్చి కేవలం మర్చంట్ డిసౌంట్ రేట్ అమలు చేస్తామని, దీని భారం ప్రజానికం మీద ఉండదని చెప్తున్నా అంతిమంగా ఈ భారం వినియోగదారులే భరించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రిజర్వు బ్యాంకు కరెన్సీ ముద్రణ వ్యయంతో పోల్చితే, డిజిటల్ వ్యవస్థ నిర్వహణకు అయ్యే ఖర్చు ఎక్కువేమీ కాదని ఆయన అభిప్రాయపడినాడు. దేశ రక్షణకు అయ్యే ఖర్చు ఎట్లాగో డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థకు అయ్యే ఖర్చు గూడ ప్రభుత్వం విధిగా భరించి సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ప్రచురించబడిన, స్టాటిస్టిక్స్ ఫర్ ఎకనామిక్స్ పుస్తక ఆవిష్కరణ జరిగింది. పుస్తక రచయితలలో ఒకరైన డా. చందా అప్పారావు, రిటైర్ ప్రిన్సిపాల్స్ విష్ణు వర్ధన్, కాశీనాదం, ఎకనామిక్స్ లెక్చరర్ సైదులు సెమినార్ లో పాల్గొన్నారు.

డా. అక్కెనపల్లి మీనయ్య

ఖమ్మం--భద్రాచలం డీలక్స్ బస్సులకు ఎక్స్ప్రెస్ ఛార్జీలు

డీలక్స్ బస్సు ఛార్జీ రూ.180 నుంచి రూ.170కి తగ్గింపు: డిపో మేనేజర్ జంగయ్య

భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ : హప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం--భద్రాచలం మార్గంలో నడిచే డీలక్స్ బస్సులకు ఎక్స్ప్రెస్ ఛార్జీలను సెప్టెంబర్ 30, 2026 నుంచి అమలు చేయనున్నట్లు భద్రాచలం బస్ డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఖమ్మం--భద్రాచలం మార్గంలో ప్రస్తుతం డీలక్స్ బస్సులకు ఉన్న రూ.180 ఛార్జీని రూ.170కు మార్పు చేసినట్లు తెలిపారు. ఈ మార్పు కారణంగా రూట్లోని అన్ని స్టేజీలకు ఎక్స్ప్రెస్ ఛార్జీలు వర్తిస్తాయని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ ఛార్జీల మార్పును గమనించి, అందుబాటులో ఉన్న డీలక్స్ బస్సు సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రాంగ్ రూట్లో వాహనాలు నడిపితే కఠిన చర్యలు

గండిపేట, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్): రాంగ్ రూట్లో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ ఆంజనేయులు హెచ్చరించారు.బుధవారం నార్సింగి సర్కిల్ పరిధిలోని మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్న భారీ వాటర్ ట్యాంకర్ వాహనాన్ని గుర్తించి పోలీసులు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రాంగ్ రూట్లో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని సీఐ ఆంజనేయులు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

లోకల్ గైడ్ సెప్టెంబర్ 30 మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా ప్రజలకు మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించడం కోసం సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని షెడ్యూల్ ప్రకారం మెడికల్ క్యాంపులో నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్య సంస్థలలో పిల్లలకు వంట చేసే సిబ్బందికి కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని అట్టి నివేదికలో తమకు సమర్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, గర్భిణీలకు పిల్లలకు బాలింతలకు సంబంధించిన టీకాలు క్రమం తప్పకుండా వేయాలని, మాతా శిశు మరణాలను అరికట్టాలని, హాస్పిటల్ కి వచ్చే ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ మెడిసిన్ రిజిస్టర్ లను అటెండెన్స్ రిజిస్టర్లు తనిఖీ చేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ల వారీగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, పిల్లలకు వ్యాక్సిన్ షెడ్యూల్ ప్రకారం వేయాలి, బోద కాలు, గర్భ సంచీ క్యాన్సర్ ల నివారణ చర్యలు తీసుకోవాలని, సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏమైనా వసతులు, సౌకర్యాల ఇబ్బందులు లేకుండా చూసుకోవన్నారు, అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రతి తరగతి గదిని తనిఖీ చేసి పిల్లలతో స్వయంగా మాట్లాడి భవిష్యత్తు కార్యచరణ ప్రణాళిక పై వారిని అడిగి తెలుసుకున్నారు, క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని ప్రతి సబ్జెక్టుపై నాలెడ్జి పెంచుకోవాలని సూచించారు, ప్రతి విద్యార్థినీ ,విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ లోనే భవిష్యత్తు కార్యాచరణ పై అడుగులు పడతాయని గుర్తుకు చేశారు, పిల్లలు ,ఉపాధ్యాయుల హాజరు శాతం పూర్తిగా నమోదయ్యే విధంగా ప్రిన్సిపల్ చర్యలు తీసుకోవాలని, ఇంగ్లీష్ ప్రతి సబ్జెక్టు పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వంద శాతం ఉత్తీర్ణత పొందే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మదర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, నెల్లికుదురు తహసిల్దార్ నరేష్, కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి, ప్రాథమిక వైద్యశాల అధికారి, తదితరులు ఉన్నారు.

ఉల్లాసంగా ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలు

నారాయణపేట సెప్టెంబర్ 30:నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం లో గత మూడు రోజులుగా 70 వ పాఠశాల క్రీడా సమై క్య పోటీలు ఘనంగా ఉల్లాసంగా ముగిసాయి. బుధవారం మూడవ రోజు నారాయణపేట క్రీడ మైదా నంలో కబడ్డీ పోటీలను ఇంచార్జి జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై పోటీలను ప్రారం భించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నా రు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా యువజన క్రీడా అధి కారి వెంకటేష్ మాట్లాడు తూ విద్యార్థులు తమ చేతిలో ఉన్న సెల్ ఫోన్ దూరం చేసుకొని మైదా నాలలో తమ సమయాన్ని కేటాయించుకోవలని,పాఠశాల స్థాయి మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని జిల్లా టీం కు సెలెక్ట్ అయ్యే విధంగా మీ ప్రదర్శ న చూయించాలని కోరారు. వాలీబాల్,ఖో ఖో,కబడ్డీ క్రీడలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించి వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నారాయణపేట జిల్లా తరుపున ఉమ్మడి పాల మూరు జిల్లా స్థాయి పోటీ ల్లో పాల్గొంటారని అలాగే ఈ క్రీడా పోటీలను విజయ వంతం చేసిన వ్యాయమ ఉపాధ్యాయులకు సహక రించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు ధన్యవాదా లను స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయు లు గొడుగు నర్సిములు, రత్నయ్య,వెంకటప్ప,సాయి నాథ్,బాల రాజు, నర్సింహా రెడ్డి,కతలప్ప, ఆనంతసేన, విష్ణువర్ధన్ రెడ్డి,రాజేశ్వరి, వెంకటేష్,సౌమ్య,రామకృష్ణ రెడ్డి,రాజశేఖర్, నర్సింహా, శ్రీధర్,చంద్రశేఖర్,ఈశ్వర్,బసంత్ రెడ్డి, రమేష్, బీరప్ప, రాజేష్,శశికాంత్ రెడ్డి లు మరియు వివిధ మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.

పుస్తకమే మీ ఆయుధం..
చదువుతోనే ఆర్థిక స్వాతంత్ర్యం.

జిల్లా కలెక్టర్ ప్రియాంక.

నారాయణపేట సెప్టెంబర్ 30: పుస్తకమే విద్యార్థి నులకు గొప్ప ఆయుధ మని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధి స్తూ భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక విద్యార్థినులకు సూచించా రు. చదువుతోనే ఆత్మవి శ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని, ఎవరి మీదా ఆధారపడకుండా సొంత కాళ్లపై నిలబడేలా ఇప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు.బుధవారం మక్తల్ నియోజ కవర్గ కేంద్రంలోని ఉట్కూర్ మండల బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని తరగతి గదులు, డార్మెటరీ, మరుగు దొడ్లు, వంటగది, స్టోర్ రూమ్ తదితర ప్రాంతాల ను పరిశీలించారు.స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన పల్లీలతో పాటు ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను కలెక్టర్ పరిశీ లించారు. విద్యార్థినులకు అందించే ఆహార పదార్థాల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సిబ్బం దిని ఆదేశించారు.అనంతరం విద్యార్థినుల తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ వారితో నేరుగా మాట్లాడి, చదువులో వారి ప్రగతిని తెలుసుకున్నారు. పలు ప్రశ్నలు అడిగి వారి విషయ పరిజ్ఞానం, చదువు నైపుణ్యాలను పరిశీలించా రు. విద్యార్థినులు చదువు పై పూర్తి దృష్టి సారించి, తమతో తామే పోటీ పడుతూ ప్రతిరోజూ కొత్త విషయాలను నేర్చుకోవాల ని సూచించారు. ఇంట ర్మీడియట్‌లోని రెండు సంవత్సరాలను ఎంతో కష్టపడి చదివితే జీవితాం తం సొంత కాళ్లపై నిలబడే అవకాశం లభిస్తుందని కలెక్టర్ విద్యార్థినులకు తెలిపారు. ఇప్పటి నుంచే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని, ఏ ఉద్యోగం సాధించాలనే దానిపై ప్రణాళికరూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం కష్టపడి చదివి, పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు.విద్యార్థినులకు మంచి విద్యతో పాటు చక్కటి వాతావరణం, అవసరమైన సౌకర్యాలు అందేలా అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిను లను సొంత పిల్లలుగా భావించి వారి విద్యాభి వృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయినిలకు సూచించారు.ఈ కార్యక్ర మంలో మక్తల్ మున్సిపల్ కమిషనర్ రాజయ్య, గురు కుల పాఠశాల/కళాశాల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా యాచారం పిఎసిఎస్ ప్రగతి బాట

సొసైటీ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన
ఘనంగా సర్వసభ్య సమావేశంలి
సంఘం లాభం రూ. 28.32 లక్షలు..
స్వల్పకాలిక రుణాల పునరుద్ధరణపై కీలక నిర్ణయాలు

ఇబ్రహీంపట్నం /యాచారం సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్) : రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిరంతరం సేవలందిస్తోందని సంఘం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం నాడు యాచారంలోని సంఘ కార్యాలయ ఆవరణలో చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన వార్షిక సర్వసభ్య సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. యాచారం పిఎసిఎస్ పరిధిలో మొత్తం 20 రెవెన్యూ గ్రామాలు, 24 అనుబంధ గ్రామాలు, 24 గ్రామ పంచాయతీలు ఉండగా, 8,221 మంది సభ్యులు, 19,913 రైతు కుటుంబాలు సేవలందుకుంటున్నాయని పేర్కొన్నారు. రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులతో పాటు స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు అందిస్తూ సంఘం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రూ. 28.32 లక్షల నికర లాభం - పారదర్శక పాలన:సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్ పూర్తి చేసుకుని రూ. 28,32,061.18 ల నికర లాభాన్ని నమోదు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సంఘానికి సొంత భవనంతో (+01) పాటు 100 మెట్రిక్ టన్నుల గోదాము సౌకర్యం, రూ. 1.92 కోట్ల పైచిలుకు అంచనా బడ్జెట్ ఆమోదం తదితర వివరాలను వివరించారు. రైతులకు రుణ సదుపాయాలు - కీలక తీర్మానాలు సంఘం ద్వారా మొత్తం 1,349 మంది సభ్యులకు రూ. 26.88 కోట్ల స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 1,180 మంది రైతుల నుండి రూ. 12.56 కోట్ల మేర రుణాలు విజయవంతంగా రెన్యువల్ అయ్యాయని తెలిపారు. పంట రుణాలు (క్రాప్ లోన్స్) తీసుకున్న రైతులు వడ్డీ చెల్లించి సకాలంలో అసలును రెన్యువల్ చేసుకోవాలని, లేనిపక్షంలో సాధారణ వడ్డీ 7 శాతం కాస్తా 13 శాతానికి పెరుగుతుందని స్పష్టం చేశారు. వాయిదా దాటిన దీర్ఘకాలిక రుణ గ్రహీతలకు అపరాధ రుసుము పెరగకుండా బకాయిలు చెల్లించి సంఘాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. లీగల్ కవరేజ్, హెచ్‌డిసిసిబి (హెచ్ డి సిసిబి) లోన్ పాలసీల అమలు, నూతన అంచనా బడ్జెట్‌తో సహా పలు అజెండా అంశాలకు సభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో పిఏసి ఉపాధ్యక్షులు కారింగు యాదయ్య, మేనేజర్ ఎ. నాగ లక్ష్మి, సొసైటీ సిఈఓ (కార్యదర్శి) యమ్. నాగరాజు, డైరెక్టర్లు బొమ్మిడిక పురుషోత్తంరెడ్డి, కత్తిరెడ్డి మాధవి, కొండా మధుకర్ రెడ్డి, గోలిగే ఐలయ్య, కరంభోతు నరేందర్, పాచ్చ బాషా, మక్కపల్లి స్వరూప, ముద్దెల శశికల, కంబాలపల్లి మల్లారెడ్డి, కొండాపురం కళమ్మ, అంబోజు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

టీయూడబ్ల్యూజే(143) జిల్లా అధ్యక్షుడు
జయశంకర్ గౌడ్ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.: జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీయూడబ్ల్యూజే(143) పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే(143) నల్లగొండ మండల కమిటీని అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గతంలో హెల్త్ కార్డుల సాధనతో పాటు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం, వారి పిల్లల విద్యకు చేయూత అందించినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ అల్లం నారాయణ ఆధ్వర్యంలో కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టుల హెల్త్ కార్డులు కొన్ని ఆసుపత్రుల్లోనే పరిమితంగా అమలవుతున్నాయని, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో కార్డులు చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా క్యాష్‌లెస్ వైద్య సేవలు అందించాలని కోరుతూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పోస్టుకార్డు కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీకి అభినందనలు టీయూడబ్ల్యూజే(143) నల్లగొండ మండల నూతన అధ్యక్షుడిగా చిక్కుల యాదగిరి (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా పేరం సుభాష్ (వార్తా వేదిక సూర్య) ఎన్నికైన సందర్భంగా వారిని జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోలి విజయ్‌కుమార్, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, నరసింహమూర్తి, జిన్నే శ్రీనివాసరెడ్డి, పోగుల రమేష్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు వెంకన్న, ఎర్రబెల్లి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదారం ప్రజల వైద్యుడిగా..
గ్రామీణ వైద్యుల సంఘం ఆప్తుడిగా

పుల్లారావు కుటుంబానికి సింగరేణి మండల గ్రామీణ వైద్యుల
సహాయక సంఘం రూ.40 వేల ఆర్థిక సహాయం

కారేపల్లి, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ న్యూస్) : కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు పుల్లారావు మృతితో ఆయన కుటుంబానికి సింగరేణి మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం అండగా నిలిచింది. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో బుధవారం నిర్వహించిన పుల్లారావు సంస్మరణ సభలో ఆయన కుటుంబ సభ్యులకు సంఘం తరపున రూ.40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతకుముందు పుల్లారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మాదారం గ్రామంలో సుమారు రెండు దశాబ్దాల పాటు గ్రామీణ వైద్యుడిగా పుల్లారావు అందించిన సేవలను గ్రామస్తులు స్మరించుకున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉంటూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలిచేవారని తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలకు స్పందిస్తూ చేసిన సేవలతో మాదారం ప్రజలతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందన్నారు. అదేవిధంగా సింగరేణి మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘంతో పుల్లారావుకు ఉన్న అనుబంధాన్ని తోటి వైద్యులు గుర్తు చేసుకున్నారు. సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, సహచర గ్రామీణ వైద్యులకు అవసరమైన సమయంలో సహకారం అందించేవారని తెలిపారు. గ్రామీణ వైద్యుల ఐక్యత, పరస్పర సహకారం కోసం ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు గండమల వెంకటేశ్వర్లు, కార్యదర్శి చిలువేరు రమేశ్ మాట్లాడుతూ పుల్లారావు అకాల మృతి గ్రామీణ వైద్యుల కుటుంబానికి తీరని లోటని అన్నారు. స్నేహితుడిగా, సహచర వైద్యుడిగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మాదారం ప్రజలకు అందించిన వైద్య సేవలు, గ్రామీణ వైద్యుల సహాయక సంఘానికి అందించిన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. పుల్లారావు కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మాదారం సర్పంచ్ అజ్మీరా ఉమానరేష్ పుల్లారావు దశదిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుల్లారావుతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా మాదారం గ్రామ ప్రజలకు పుల్లారావు అందించిన వైద్య సేవలు మరువలేనివని అన్నారు. ఆయన మంచితనం, సేవాభావం గ్రామ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల గ్రామీణ వైద్యులు, మాదారం గ్రామ ప్రజలు, పుల్లారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ నిఘా

ఆకస్మిక తనిఖీలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కారేపల్లి, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలంలోని పలు ఎరువుల దుకాణాలు, గోదాముల్లో వైరా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు తుమ్మలపల్లి కరుణశ్రీ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు, నిల్వల నమోదు పుస్తకాలు, విక్రయ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన నిల్వలకు, గోదాముల్లో ఉన్న నిల్వలకు సరిపోలుతున్నాయా లేదా అనే అంశాన్ని తనిఖీ చేశారు. అలాగే పురుగుమందుల గడువు తేదీలు, నిల్వలు, విక్రయ వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని వ్యాపారులకు స్పష్టం చేశారు. నిర్ణీత ధర కంటే అదనంగా వసూలు చేస్తే రైతులు వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కరుణశ్రీ మాట్లాడుతూ ప్రతి రైతు రైతు నమోదు ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకోని రైతులకు ప్రభుత్వం అమలు చేసే వివిధ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. మండలంలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, అవసరానికి అనుగుణంగా సరఫరా జరిగేలా వ్యవసాయ శాఖ పర్యవేక్షిస్తోందని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం యూరియాను పొందాలని సూచించారు. ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత దుకాణదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కరుణశ్రీ హెచ్చరించారు. ఎరువులు, పురుగుమందుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలని, నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వ్యాపారులకు సూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అందేలా తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో సింగరేణి మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం సక్సెస్.. సిబ్బందికి సత్కారం

సమష్టి కృషితో ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 30, 2026 : ఆమనగల్లు పురపాలక సంఘం పరిధిలో వినాయక నిమజ్జన వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయి. నిమజ్జన ఏర్పాట్లలో రేయింబవళ్లు సేవలందించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సత్కరించింది. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ పత్యా నాయక్, వైస్ చైర్మన్ అల్లోజు గీత ఆచారి, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి పోలీస్ శాఖ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగియడంలో పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయ కృషి కీలకమైందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమష్టిగా సహకరించడంతోనే వేడుకలు విజయవంతమయ్యాయని తెలిపారు. నిమజ్జన మార్గంలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, శాంతిభద్రతల పరిరక్షణలో సేవలందించిన పారిశుధ్య కార్మికులు, విద్యుత్ శాఖ, ఆరోగ్య శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు తదితరుల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విధులు నిర్వర్తించిన సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.నిమజ్జన కార్యక్రమం విజయవంతానికి సహకరించిన కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో , మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, కౌన్సిలర్లు దుడ్డు ఆంజనేయులు, పాపిశెట్టి రాము, ముక్తాల వెంకటయ్య, సునీత, ప్రశాంత్, నాగిళ్ల జగన్, ఎర్రవల మహేష్, ఎనుమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

నీటి సంరక్షణ అందరి బాధ్యత సర్పంచ్ బొప్పిడి గోపాల్

కడ్తాల్ సెప్టెంబర్ 30 లోకల్ గైడ్ : నీటి సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో ఆయన అధ్యక్షతన జలసంరక్షణపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ.. వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చూడాలన్నారు. ఇంటింటికీ ఇంకుడు గుంతతో పాటు కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణానికి నిధులు మంజూరవుతాయని తెలిపారు. వర్షాకాలంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నిల్వ ఉండే నీటిలో దోమలు ఆవాసం ఏర్పరుచుకుంటాయని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయరాదని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికుమార్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, పాండు, రమేష్, రాములు యాదవ్, రాఘవులు, సాయికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్, అగ్రికల్చర్ ఈవో వందన, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, మిషన్ భగీరథ సిబ్బంది శివలింగం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పిఎం సూర్యఘర్ సేవా-సేతు అవగాహన సదస్సులు

ఖమ్మం , లోకల్ గైడ్ : కేంద్ర నూతన పునరుద్ధరణీయ ఇంధన మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వము, టీజీఎస్పీడీసీఎల్, టీజీరెడ్కో లు సంయుక్తంగా సేవా సేతు కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలు, విద్యుత్ వినియోగదారుల్లో సోలార్ విద్యుత్ పై విస్తృత ప్రచారం కల్పించడానికి నడుం బిగించాయి. అక్టోబర్ 1 నుండి 3 వరకు మూడు రోజుల పాటు ఖమ్మం జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో స్టాళ్లు, ఏర్పాటు చేసి సోలార్ ఫలకాలు ఇంటిపై ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న ఉత్సాహవంతుల స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుంటారని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు కిలోవాట్ల సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకొంటే రూ.78 వేల సబ్సిడీ పొందవచ్చని, ఇకపై ఇంటి కరెంట్ వాడకం పై జీరో బిల్లు సదుపాయం పొందవచ్చని తెలిపారు. జిల్లాలోని ఖమ్మం, వైరా ,సత్తుపల్లి ,మధిర కూసుమంచివిద్యుత్ డివిజన్ కార్యాలయాల ఆవరణలో ఈ సదస్సులు జరుగుతాయని, ఇందులో బ్యాంకర్లు, సోలార్ వెండర్లు, డిస్కం, రెడ్కో అధికారులు పాల్గొంటారని, కావున వినియోగదారులు లబ్దిపొందాలని కోరారు....

బూరుగుపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

బూరుగుపల్లి సర్పంచ్ వర ప్రసాద్ రెడ్డి.

లోకల్ గైడ్ /మోమిన్,పేట వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 : మోమిన్ పేట మండల పరిధిలోని బూరుపల్లి గ్రామంలో అర్హులైన వారందరికీ స్మార్ట్,రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగు తుందని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పట్లలో వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డ్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నేడు కేవలం పంపిణీ కార్యక్రమమే ఏర్పాటు చేయడం జరిగిందని అందరికీ త్వరలోనే అందరికీ అందుతాయి అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, జూనియర్ అసిస్టెంట్ అలివేలు, రేషన్ డీలర్ లబ్ధిదారు లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం, సెప్టెంబరు,30: లోకల్ గైడ్ : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విరమణ పొందిన వారు..

. సర్దార్, ఎస్సై త్రీ ఖమ్మం. . హైమావతి, సీపర్ (పోలీస్ హెడ్ క్వాటర్స్) . సైదులు (హోంగార్డ్) కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్,ఆర్ ఐ లు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు 21 వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ రమేష్, అప్పారావు, కె.వి.ఆర్ కే రెడ్డి తదితర హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్ లేదా గోనె సంచులు వంటి పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలి

మై భారత్ వాలంటీర్ సాయి వర్ధన్ రెడ్డి కైలా

లోకల్ గైడ్ వికారాబాద్,జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30: మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా పక్వాడ' కార్యక్రమంలో భాగంగా మై భారత్ వాలంటీర్ కైల సాయివర్ధన్ రెడ్డి బుధవారం లైబ్రరీ ఆవరణలో ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,స్థానికులతో కలిసి లైబ్రరీ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సాయివర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ వాడడాన్ని తగ్గించి పర్యావరణానికి హాని కలిగించని పేపర్ లేదా గోనె సంచులు వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని ఆయన సూచించారు.

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.....

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి
- డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి
- 25 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులను గుర్తించి నమోదు చేయాలి
- ఫారం-18ను పట్టభద్రత ధృవీకరణ పత్రంతో సమర్పించి ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- గతంలో 84 వేల మంది నమోదు కాగా, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను నమోదు చేయడమే లక్ష్యం
- పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్-30: లోకల్ గైడ్ : వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు, జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో వరంగల్--ఖమ్మం-- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో 1,75,858 అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు గుర్తించగా, వారిలో 1,69,802 మందికి నోటీసులు అందజేశామని, 1,36,208 మంది ఓటర్ల హియరింగ్ పూర్తి చేశామని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న 5,460 ఫారం-6, 1,172 ఫారం-7 దరఖాస్తులు, 9,087 ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అభ్యంతరాల సమర్పణకు అక్టోబర్ 7 చివరి తేదీ అని, నవంబర్ 5 వరకు నోటీసుల ప్రక్రియ, అభ్యంతరాల పరిష్కారం అనంతరం నవంబర్ 9న తుది ఎస్ఐఆర్ జాబితా ప్రచురించే ప్రక్రియ ఉంటుందని తెలిపారు.ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలివరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతి ఎన్నికల సమయంలో పట్టభద్రులు తప్పనిసరిగా తాజాగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.తేది: 31-10-2023 నాటికి పట్టభద్రులైన అర్హులు, 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని రూపొందించే ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం-18ను పట్టభద్రత ధ్రువీకరణ పత్రంతో సంబంధిత ఈఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.2 లక్షల మంది పట్టభద్రుల నమోదు లక్ష్యం:గతంలో ఖమ్మం జిల్లాలో సుమారు 84 వేల మంది పట్టభద్రులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యారని, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహించి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పోస్టర్లు, అవగాహన వీడియోలు రూపొందించి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు:జిల్లాలోని ప్రతి డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలలో ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించి కళాశాల నుండి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారి వివరాలు తీసుకొని, అర్హులైన పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో మొత్తం ఓటర్ల జాబితాను పరిశీలించి, 25 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులైన వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.ఎమ్మెల్సీ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓటు తదితర అంశాలపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలి, ప్రాధాన్యతా ఓటు విధానం ఎలా ఉంటుంది అనే అంశాలపై అవసరమైన అవగాహన వీడియోలను రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని ఓటరు జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ఓటర్ జాబితా నమోదు నోటిఫికేషన్ 28-09-2026న, మొదటి పునఃప్రచురణ 15-10-2026న, రెండో పునఃప్రచురణ 25-10-2026న జరుగుతుందని తెలిపారు.ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు 06-11-2026 చివరి తేదీ అని పేర్కొన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా ముద్రణ 20-11-2026 నాటికి పూర్తి చేసి, 25-11-2026న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.క్లెయిమ్స్, అభ్యంతరాలను 25-11-2026 నుంచి 10-12-2026 వరకు స్వీకరిస్తామని, వాటిని 25-12-2026 లోపు పరిష్కరించి, 30-12-2026న తుది ఓటరు జాబితాను ప్రచురించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్‌డీసీ సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీఆర్ ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సీపీఎం పార్టీ ప్రతినిధులు డి. తిరుపతి రావు, ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధులు అన్నెం గోపాల్ రావు, జి. సూర్యనారాయణ, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ డిమాండ్ రికార్డు: సరఫరా వ్యవస్థకు అసలు పరీక్ష ఇప్పుడే

రికార్డు గణాంకాలు ఉత్సాహాన్నిస్తాయి.. కానీ రేపటి అవసరాలకు విద్యుత్ వ్యవస్థ ఎంత సిద్ధంగా ఉంది?

సంపాదకీయ విశ్లేషణ



తెలంగాణ విద్యుత్ రంగంలో డిమాండ్ మరోసారి సరికొత్త రికార్డు సృష్టించింది. దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఒ+ూాణజూ) పరిధిలో సెప్టెంబరు 29న మధ్యాహ్నం 3.52 గంటలకు గరిష్ఠ డిమాండ్ 12,044 మెగావాట్లకు చేరింది. సంస్థ చరిత్రలో ఇదే అత్యధికం. సెప్టెంబరు 11న నమోదైన 11,828 మెగావాట్ల గత రికార్డును ఇది అధిగమించింది. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 28న గరిష్ఠ డిమాండ్ 19,133 మెగావాట్లు కాగా, అదే రోజు మొత్తం విద్యుత్ వినియోగం 326.70 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర గరిష్ఠ డిమాండ్ 19,543 మెగావాట్లుగా ఉంది.ఈ గణాంకాలు విద్యుత్ వినియోగం పెరుగుతోందనే విషయాన్ని మాత్రమే సూచించడం లేదు. రాష్ట్రంలో పెరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, ఐటీ రంగం, వ్యవసాయ అవసరాలు, మౌలిక వసతుల విస్తరణతో భవిష్యత్తులో విద్యుత్‌పై మరింత ఒత్తిడి ఉండబోతుందనే సంకేతాన్ని కూడా ఇస్తున్నాయి. డిమాండ్ పెరగడం.. అభివృద్ధికి సంకేతమేనా విద్యుత్ వినియోగం పెరగడం సహజంగా ప్రతికూల పరిణామం కాదు. పరిశ్రమలు విస్తరించినా, కొత్త డేటా సెంటర్లు ఏర్పడినా, ఐటీ పార్కులు పెరిగినా, మెట్రో వంటి మౌలిక వసతులు విస్తరించినా విద్యుత్ అవసరం పెరుగుతుంది. వ్యవసాయ రంగంలోనూ సాగు కాలంలో డిమాండ్ అధికంగా ఉంటుంది. కానీ అసలు ప్రశ్న ఇక్కడే మొదలవుతుంది.డిమాండ్ పెరుగుతున్న వేగానికి అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలు కూడా సిద్ధమవుతున్నాయా ఒకరోజు రికార్డు డిమాండ్‌ను విజయవంతంగా తీర్చడం ఒక విషయం. అదే స్థాయి, అంతకంటే అధిక డిమాండ్‌ను నిరంతరం తట్టుకునే సామర్థ్యాన్ని నిర్మించడం మరో విషయం. రెండో దశలోనే విద్యుత్ వ్యవస్థ అసలు సామర్థ్యం బయటపడుతుంది. రేపటి అవసరం ఎంత తెలంగాణ విద్యుత్ నియంత్రణ సంస్థకు సమర్పించిన వనరుల సమృద్ధి అంచనాల ప్రకారం, రాష్ట్ర విద్యుత్ అవసరం 2025--26లో 96,596 మిలియన్ యూనిట్ల నుంచి 2034--35 నాటికి 1,50,040 మిలియన్ యూనిట్లకు చేరే అవకాశం ఉంది. ఇదే కాలంలో గరిష్ఠ డిమాండ్ 18,138 మెగావాట్ల నుంచి 31,809 మెగావాట్లకు పెరగవచ్చని అంచనా.అంటే నేడు అసాధారణంగా కనిపిస్తున్న డిమాండ్ రేపటి సాధారణ అవసరంగా మారవచ్చు. అందుకే ప్రస్తుత అవసరాలను తీర్చడమే కాకుండా, భవిష్యత్తు డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి విద్యుత్ మౌలిక వసతులను సిద్ధం చేయడం కీలకం.సబ్‌స్టేషన్ నుంచి గ్రిడ్ వరకు.. సబ్‌స్టేషన్ సామర్థ్యాల పెంపు, నెట్‌వర్క్ బలోపేతం, ట్రాన్స్‌మిషన్--డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ ఆధునీకరణపై ప్రభుత్వం, ఒ=ూచీూజూ, డిస్కంలు చర్యలు చేపడుతున్నాయని అధికారులు చెబుతున్నారు. డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, పారిశ్రామిక కారిడార్లు, మెట్రో విస్తరణ, వ్యవసాయం, వేగవంతమైన పట్టణీకరణతో భవిష్యత్తులో డిమాండ్ మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.దిశ సరైనదే. కానీ ప్రణాళికల కంటే అమలే కీలకం.అధిక లోడ్ ఉన్న సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ముందుగానే గుర్తించి వాటి సామర్థ్యాన్ని పెంచాలి. బలహీనమైన ప్రాంతాలను పటిష్ఠం చేయాలి. పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న లోడ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను విస్తరించాలి. గ్రామీణ ప్రాంతాల్లోనూ వ్యవసాయ, గృహ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నెట్‌వర్క్‌ను సిద్ధం చేయాలి. రాబోయే ఐదు నుంచి పదేళ్ల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని నెట్‌వర్క్ ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఇక్కడే ఉంది.ప్రజలకు కావాల్సింది రికార్డు కాదు.. నాణ్యమైన విద్యుత్‌విద్యుత్ రంగంలో విజయాన్ని కేవలం "ఎన్ని మెగావాట్ల డిమాండ్‌ను తీర్చాం?" అనే గణాంకంతో కొలవడం సరిపోదు.అసలు ప్రశ్నలు ఇవి:- వినియోగదారులకు ఎన్ని గంటలు నిరంతర విద్యుత్ అందుతోంది?- విద్యుత్ అంతరాయాలు ఎంతవరకు తగ్గాయి?- వోల్టేజ్ హెచ్చుతగ్గులు నియంత్రణలో ఉన్నాయా?- వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతోందా?- అధిక డిమాండ్ సమయంలో పంపిణీ వ్యవస్థ ఎంత స్థిరంగా ఉంటోంది?ఇవే ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించే పనితీరు సూచికలు.అదే సమయంలో డిస్కంల ఆర్థిక పరిస్థితినీ విస్మరించలేం. డిమాండ్ పెరిగే కొద్దీ ఉత్పత్తి, విద్యుత్ కొనుగోలు, ట్రాన్స్‌మిషన్, పంపిణీ నెట్‌వర్క్, నిర్వహణ---ప్రతి దశలో పెట్టుబడులు అవసరం. కాబట్టి విద్యుత్ రంగానికి సాంకేతిక ప్రణాళికతో పాటు దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక కూడా అవసరం.ఇక ముందున్న అసలు పరీక్షతెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరగడం ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఒక సూచిక కావచ్చు. కానీ ప్రతి ఏడాది కొత్త రికార్డు సృష్టించడం మాత్రమే విజయానికి కొలమానం కాదు.పెరుగుతున్న డిమాండ్‌ను స్థిరంగా, నాణ్యంగా, అంతరాయం లేకుండా తీర్చగల వ్యవస్థను నిర్మించడమే అసలు లక్ష్యం కావాలి.ఈరోజు 12,044 మెగావాట్లు రికార్డు కావచ్చు. రేపు 20,000 మెగావాట్లు సాధారణ స్థాయిగా మారవచ్చు. రాష్ట్ర స్థాయి అంచనాల ప్రకారం 2034--35 నాటికి గరిష్ఠ డిమాండ్ 31,809 మెగావాట్లకు చేరే అవకాశం ఉంది.అందువల్ల నేటి రికార్డు రేపటి సంక్షోభానికి కారణం కాకూడదు. డిమాండ్ పెరిగిన తర్వాత స్పందించే విధానం నుంచి.. డిమాండ్ పెరగకముందే సిద్ధమయ్యే విధానానికి విద్యుత్ వ్యవస్థ మారాలి.రికార్డు డిమాండ్‌ను తీర్చడం ప్రభుత్వ సామర్థ్యానికి పరీక్ష అయితే.. వరుసగా పెరుగుతున్న డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి, ఉత్పత్తి నుంచి వినియోగదారుడి మీటర్ వరకు ప్రతి దశను సిద్ధం చేయడం దాని దూరదృష్టికి అసలు పరీక్ష.తెలంగాణ అభివృద్ధి వేగం పెరుగుతున్న కొద్దీ విద్యుత్ అవసరమూ పెరుగుతుంది. ఆ అభివృద్ధికి విద్యుత్ వ్యవస్థ వెనుకబడకూడదు. రేపటి విద్యుత్ అవసరాలకు ఈరోజే మౌలిక వసతులు సిద్ధం చేయడమే ముందుచూపు.

వనం రామకృష్ణ,9440724576మేడ్చల్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్ దినపత్రిక మరియు మీడియా.

వాలిడేషన్ చట్టాన్ని కేంద్రం వెంటనే రద్దు చేయాలి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. : ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు దేశవ్యాప్త పోరాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లు బుధవారం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా మరియు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారి యం. మోతీలాల్ కి పెన్షనర్ల డిమాండ్ల మెమోరాండమును సమర్పించడం జరిగింది.ధర్నాకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర మాట్లాడుతూ ఈ పోరాటం యొక్క ఉద్దేశ్యం పెన్షనర్ల హక్కులపై జరుగుతున్న దాడులను, ముఖ్యంగా పెన్షన్ రూల్స్ వాలిడేషన్ చట్టం-2025, వివక్షతతో కూడిన యు పి ఎస్, 8వ సి పి సి యొక్క టి ఓ ఆర్ లో పెన్షన్ రివిజన్ ను మినహాయించడాన్ని నిరసన తెలియజేయడం జరుగుతుందని 12 అంశాల డిమాండ్ల పట్టికను పరిష్కరించడానికి ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు . మార్చి 2025 లో పార్లమెంటు ఆమోదించిన పెన్షన్ రూల్స్ (వాలిడేషన్ చట్టం-2025) ను ఉపసంహరించుకోవాలి. డి.ఎస్ .నకారా తీర్పును గౌరవించాలి. ప్రతి పే కమిషన్ లో పెన్షన్ రివిజన్ ను నిర్ధారించాలి. 01-01-2026 కి ముందు రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ రివిజన్ ను చేర్చడానికి 8వ సి పి సి యొక్క టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్సు సవరించాలి. 8వ సి పి సి సిఫార్సుల సమర్పణ మరియు అమలులో జాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యంతర భృతి మంజూరు చేయాలి. 50% డి ఏ/డి ఆర్ ను పే / పెన్షన్ లో విలీనం చేయాలి. 10 సంవత్సరాల 8 నెలల తర్వాత కమ్యుటేషన్ పునరుద్ధరణ. పెన్షన్ లో సమానత్వాన్ని నిర్ధారించాలి. ఫ్యామిలీ పెన్షన్ రేట్లను మెరుగుపరచాలి, వివక్షతతో కూడిన నిబంధనలను తొలగించాలి.ఎన్పీసీ ,యూపీఎస్ లను రద్దు చేయాలి. 65 నుండి 75 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి 5 సంవత్సరాలకు 10% పెన్షన్ పెంచాలి, 80 సంవత్సరాల వయస్సు పొందిన తర్వాత ప్రతి 5 సంవత్సరాలకు 20% పెన్షన్ పెంచాలి.పెన్షనర్ల ఫిర్యాదులను పరిష్కరించడానికి సీనియర్ సిటిజన్ల కోసం చట్టబద్ధమైన జాతీయ కమిషన్ ను ఏర్పాటు చేయాలిఅని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి అబ్దుల్ ఖాదర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుకుడాల గోవర్ధన్, సీనియర్ నాయకులు పాతూరి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా మరియు డివిజన్ కార్యదర్శులు గుండాల బిక్షమయ్య, రాపోలు వెంకటేశం, పులి కృష్ణమూర్తి మిర్యాల కేశవులు జి.సత్యనారాయణ చేపూరి పరశురాములు, రిటైర్డ్ ఎంఈఓ కంచర్ల అనంతరెడ్డి, కే రాయపరెడ్డి, పి వెంకట్ రెడ్డి, మదనాచారి, పి, సురేష్ కుమార్ ,అబ్దుల్ అమీద్ ఖాన్, కే .దేవచిత్తం ,వనమా నరసింహ, డి. ప్రభాకర్ ,ఎండి జబ్బార్, ఏ .లక్ష్మీనారాయణ ,వి. యాదగిరి, ఏం ,భాస్కర్ రెడ్డి ,ఏ. వెంకటయ్య , ఎస్.కె.అబ్దుల్ ఖాదర్, షేక్ అస్కర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

సైబరాబాద్ లో నలుగురు పోలీస్ అధికారులకు ఘన వీడ్కోలు

-సేవలను కొనియాడిన సీపీ డాక్టర్ ఎం.రమేష్

-డీసీపీ ముత్యంరెడ్డికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు ప్రదానం

సైబరాబాద్, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అధ్యక్షత వహించారు. పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజా సేవలో అందించిన విశిష్ట సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు."పదవీ విరమణ పొందిన అధికారులు" ఎ. ముత్యంరెడ్డి-డీసీపీ, క్రైమ్స్ అండ్ ఈఓడబ్ల్యూ, ఎ. దామోదర్-ఎస్ఐ-181, స్పెషల్ బ్రాంచ్, పి. బాలరాజ్-ఎస్ఐ-1615, మాదాపూర్ పోలీస్ స్టేషన్, పి.ఆంజనేయులు- ఏఆర్ఎస్ఐ-1917, కార్ హెడ్క్వార్టర్స్, సైబరాబాద్, ఈ సందర్భంగా డీసీపీ ఎ. ముత్యంరెడ్డికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరపున అవార్డు ప్రదానం చేయగా, పలువురు పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి.అన్నపూర్ణ, డీసీపీ కుత్బుల్లాపూర ఎన్.కోటి రెడ్డి, డీసీపీ కూకట్‌పల్లి రితిరాజ్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్.సుధీంద్ర, మహిళా అండ్ శిశు భద్రత విభాగం డీసీపీ సృజన కర్ణం, సైబర్ క్రైమ్ డీసీపీ కె.పుష్ప, డీసీపీ (కార్ హెడ్క్వార్టర్స్), ఏడీసీపీ షమీర్, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి, ఏఓ (అడ్మిన్) వై.వి.ఎస్. జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆరి హిమాకర్, కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ జి. మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ద్వారా వచ్చే అనేక సంక్షేమ పథకాలను రైతులు వినియోగించుకోవాలి

మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి.

లోకల్ గైడ్ మోమిన్ పేటవికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 : ప్రభుత్వం ద్వారా వచ్చే అనేక సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం చైర్మన్ నరోత్తం రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం రైతును రాజు చేయడానికి ఆర్టికల్చర్ పథకం ద్వారా ఉల్లిగడ్డ సాగు, పామాయిల్, డ్రిప్పు, అలాగే అనేక సబ్సిడీ పథకాలు సద్వినియోగము చేసుకొని రైతులు అధిక ఆదాయం పొందవచ్చు అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నరోత్తం రెడ్డి మాట్లాడుతూ మోమిన్ పేట పిఏసిఎస్ లో రైతులు తాము పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు, కోల్డ్ స్టోరేజ్, శీతల బిడ్డంగులను ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. రైతులు తనపై ఉంచిన ఆశలను తప్పకుండా నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. సంఘంలో లాభాలు వచ్చేందుకు రైతులు ఇతర బ్యాంకుల్లో డిపాజిట్ చేయకుండా సొసైటీలో డిపాజిట్ చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ప్రస్తుతం పిఏసి, ఎస్ లో ఉన్న గోదాం,ను సూపర్ మార్కెట్, గా చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి. అధికారి స్రవంతి, సీఈవో శేఖర్, సిబ్బంది, బాలయ్య, రవి, రమేష్, పాలకవర్గం సభ్యులు, వయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత....

ఇదేమిటని అడిగిన ప్రజలపై సిబ్బంది దురుసు ప్రవర్తన.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి పట్టణంలోని100పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గత 3నెలల నుండి అందుబాటులో లేని మందులు ఇంకా 3నెలలైనా వస్తాయో రావో అంటు రోగులపై దురుసుగా ప్రవర్తించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ప్రభుత్వం ఆసుపత్రిలో చిన్నపిల్లలకు పెద్దలకు అందజేసే వివిధ రకాల సిరప్ లు టాబ్లెట్లు సకాలంలో అందక ఎంతోమంది రోగులు ఇబ్బందులు పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.ఈ విషయమై ఓ మహిళ మందులు అందజేసే సిబ్బంది వద్దకు వెళ్లి డాక్టర్ రాసిన సిరప్ అడగగా ఈ సిరప్ గత 3నెలల నుండి లేదు అంతేకాకుండా మరో 3నెలలు కూడా కావచ్చు రావడానికి అని దూసుగా మాట్లాడడంతో ఆసుపత్రి ఆవరణలో గందరగోళం ఏర్పడింది.దీంతో రోగులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం చేయడం వలన ఎంతో మంది రోగులు ఇబ్బంది పడుతున్నారని సంబందించిన అధికారులను నిలదీశారు.సకాలంలో రోగులకు మందులు అందజేయని సిబ్బందిని ప్రశ్నించే వారిపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అక్కడికి వచ్చిన ప్రజలు రోగులు ఆరోపించారు.ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్థికంగా చితికిపోయిన వారే వచ్చి వైద్యం చేయించుకుంటారనే ఇంగిత జ్ఞానం లేకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా దురుసుగా ప్రవర్తిస్తుండడం ఏమిటని వారు ప్రశ్నించారు.అసలు ప్రభుత్వం నుండి మంజూరు అయ్యే మందుల వివరాలు తెలియజేయాలని అక్కడే ఉన్న పలువురు డిమాండ్ చేశారు.బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందజేసే సిబ్బంది వారి ఇండ్లలో నుండి మందులు కొనుగోలు చేసి ఇస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ విషయమై బెల్లంపల్లి ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో రోగులకు మందులు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీవాణి జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు.

పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ లోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుల్తానాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను బంధువుల కు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేయాలని తెలపడం జరిగింది. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతో ఉంటూ, తెలియని వారికి ఓటిపి కార్డు వివరాలు చెప్పకూడదు అని తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమం శ్రీవాణి కళాశాలలో ఏర్పాటు చేసినందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రైతులకు ప్రయోజనం

ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

అనువైన స్థలం కోసం

లక్కంపల్లి సెజ్ భూముల పరిశీలన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 30 : జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే స్థానిక రైతాంగానికి మరింత ప్రయోజనాలు చేకూరుతాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం ఆయిల్ పామ్ ఇండస్ట్రీ నెలకొల్పేందుకు నందిపేట మండలం లక్కంపల్లి సెజ్ కు ఆనుకుని ఉన్న స్థలాలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సెజ్ ప్రాంతంలో ఫ్యాక్టరీ కోసం గుర్తించిన స్థలం అనుకూలతపై

అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో ఇదే ప్రాంతంలో రిఫైనరీ ఏర్పాటుకు సైతం స్థలం అందుబాటులో ఉండడం, పొరుగున ఉన్న

నిర్మల్ జిల్లాకు 50 కిలోమీటర్ల లోపే చేరువగా ఉండడం, రెండు జిల్లాలలో ఇప్పటికే 17వేల ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగులో ఉండడం, మరో ఐదు వేల ఎకరాల వరకు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉండడం వంటి అంశాలు స్థానికంగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుకూలంగా నిలుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. స్థల నిర్ధారణ జరిగిన వెంటనే ఆయిల్ పామ్ ఫాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంసిద్ధత తెలిపారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అధిక లాభాలు సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తోందని, ఈ అవకాశాన్ని జిల్లా రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా 75 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరగాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం పది శాతం విస్తీర్ణంలోపే ఈ పంట సాగు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ఇతర

దేశాల నుండి వంట నూనె నిల్వలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సి రావడం భారంగా పరిణమించిందని, స్థానికంగానే ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించడంతో పాటు ప్రజలకు కూడా మేలు చేసిన వారవుతారని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుతో రైతులకు గణనీయమైన లాభాలు సమకూరడమే కాకుండా, ఆయిల్ పామ్ ఇండస్ట్రీ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లక్కంపల్లి సెజ్ ప్రాంతంలోని రైస్ బ్రాన్ ఆయిల్, సోయా పరిశ్రమలను కూడా నెలకొల్పేందుకు స్థలాలు అందుబాటులో ఉన్నందున వీటి ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సేంద్రీయ విధానం ద్వారా చేపడుతున్న కూరగాయల సాగు పద్ధతులను అధ్యయనం చేసి, ఇక్కడ కూడా అదే తరహాలో కూరగాయ పంటలు సాగు చేసేలా ప్రోత్సహిస్తామని అన్నారు. ఇదిలాఉండగా, ఎల్ నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియనందున రైతులు నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా చూసుకోవాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. నీటి లభ్యత అంతగా లేనందున యాసంగిలో వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. స్థల పరిశీలన జరిపిన వారిలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నాలుగు దశాబ్దాలుగా వైద్య సేవలో డాక్టర్ సుకుమార్

-తెలంగాణ వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు..

పోలీస్ శాఖకు విశిష్ట సేవలు

-పేదల పాలిట దేవుడిగా కొండాపూర్ డాక్టర్ కు ప్రజల కృతజ్ఞతలు

సైబరాబాద్, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సుకుమార్ గత నాలుగు దశాబ్దాలుగా వైద్య వృత్తిని సేవగా భావిస్తూ ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వైద్యాన్ని వృత్తిగా కాకుండా మానవ సేవగా భావించే డాక్టర్ సుకుమార్, గత 18 సంవత్సరాలుగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ సిబ్బందికి నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తూ మహా ప్రాణదాతగా గుర్తింపు పొందారు. సైబరాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ తో పాటు బ్యాంకు హెడ్ క్వార్టర్ లో కూడా తన వైద్య సేవలను కొనసాగిస్తూ, విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడికి గురయ్యే పోలీసులకు ఆరోగ్య భరోసాను అందిస్తున్నారు. ఆయన సేవలను పోలీస్ ఉన్నతాధికారులు ఎంతగానో కొనియాడుతున్నారు. "విద్యార్థులకు దంత పరిరక్షణ, మోటివేషన్ క్లాసులు" డాక్టర్ సుకుమార్ సేవలు కేవలం వైద్యానికే పరిమితం కాలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు దంత పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా డెంటల్ క్యాంపులు నిర్వహించి, ఉచితంగా టూత్ బ్రష్ లు, టూత్ పేస్ట్ లు పంపిణీ చేశారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయాందోళన చెందకుండా, నిర్భయంగా, ధైర్యంగా పరీక్షలు రాసేలా మోటివేషన్ స్పీకర్ గా, కౌన్సెలర్ గా వందలాది మంది విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యం నింపారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి మాట్లాడుతూ.. "డాక్టర్ సుకుమార్ చాలా మంచి సౌమ్యులు. విద్యార్థుల పట్ల ఎంతో ప్రేమతో వారికి దంత సంరక్షణ, చదువుపై మోటివేషన్ ఇవ్వడం గొప్ప విషయం" అని కొనియాడారు."పోలీస్ సంస్మరణ సభల్లో రక్తదాన శిబిరాలు" పోలీస్ అమరవీరుల సంస్మరణ సభల్లో, అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో డాక్టర్ సుకుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించి ఎంతో మందికి ప్రాణదానం చేశారు. రక్తదానంపై ప్రజలలో, యువతలో అవగాహన కల్పించడంలో ఆయన ముందుంటారు."పేదల బస్తీలలో ఉచిత మెడికల్ క్యాంపులు" పేదలు నివసించే స్లమ్ ఏరియాలలో, మురికివాడలలో, గ్రామీణ వెనుకబడిన ప్రాంతాలలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన ఘనత డాక్టర్ సుకుమార్ దే. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గత నాలుగు దశాబ్దాలుగా వేలాది మంది నిరుపేదలకు బీపీ, షుగర్, గుండె, కంటి, సాధారణ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు. తాజాగా శేరిలింగంపల్లి, కొండాపూర్ ప్రాంతాలలో కూడా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, వృద్ధులకు, మహిళలకు ప్రత్యేకంగా సేవలందించారు."అవార్డుల ప్రదానం" డాక్టర్ సుకుమార్ చేస్తున్న విశిష్ట సేవలకు గాను ఎన్నో అవార్డులు అందుకున్నారు. తాజాగా ఐడీబీఐ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ అండ్ సీజీఎం సందీప్ కుమార్ శర్మ చేతుల మీదుగా ఘనంగా సత్కారం అందుకున్నారు. డబ్బు లేక వైద్యానికి దూరమవుతున్న ఎంతో మందికి డాక్టర్ సుకుమార్ కొండంత అండగా నిలుస్తున్నారని, నిస్వార్థ సేవ, మానవతా దృక్పథం, నిరాడంబరతకు ఆయన నిదర్శనమని శేరిలింగంపల్లి ప్రజలు కొనియాడుతున్నారు. ఆయన లాంటి వైద్యులు సమాజానికి అవసరమని, తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే రీసర్వే లక్ష్యం

ప్రతి భూమికి భూధార్ నంబర్, ఎల్పీఎం ద్వారా హక్కులు, సరిహద్దుల స్పష్టత.

రైతులు సర్వే సమయంలో అందుబాటులో ఉండి సహకరించాలి.

జిల్లా కలెక్టర్ ప్రియాంక.

మాగనూరు మండలం గజరాందొడ్డి గ్రామంలో రీసర్వే గ్రామసభ.

నారాయణపేట సెప్టెంబర్ 30: రైతుల భూముల హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణాన్ని స్పష్టంగా నమోదు చేసి భవిష్యత్ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే రీసర్వే చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. నారాయణ పేట జిల్లా మాగనూరు మండలం గజరాందొడ్డి గ్రామంలో నిర్వహిం చిన రీసర్వే గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ... దాదాపు వందేళ్ల తర్వాత ప్రభుత్వం భూముల రీసర్వే చేపడుతోందన్నారు. ప్రతి భూమికి భూధార్ నంబర్ కేటాయించి, ఎల్పీఎం ద్వారా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అనంతరం రైతులకు పాస్‌బుక్‌లు అందిస్తామని తెలిపారు. భూముల సరిహద్దులు, రికార్డులు, విస్తీర్ణంలో ఉన్న తేడాలను పరిశీలించి స్పష్టమైన నమోదు చేస్తామని చెప్పారు. రీసర్వే ద్వారా ఎవరి భూమిని తగ్గించడం లేదా పెంచడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రైతులు సర్వేయర్లు గ్రామానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండి తమ భూముల సరిహద్దులను చూపించాలని కలెక్టర్ కోరారు. గజరాందొడ్డిలో సుమారు 450 ఎకరాల భూమి ఉన్నందున రోజుకు 30 ఎకరాల చొప్పున 15 నుంచి 20 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సర్వే నంబర్‌కు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, సర్వే తేదీలను రైతులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. రీసర్వే అనంతరం రైతుల సమక్షంలో భూమి విస్తీర్ణం, సరిహద్దులు, నమోదైన వివరాలను స్పష్టంగా వివరించాలని తెలిపారు. రైతులకు సమస్యలు లేదా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, త్వరలో ఏర్పాటు చేయనున్న టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. రీసర్వే విజయవంతానికి రైతులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం గ్రామస్తులు అంగన్‌వాడీ భవనం, ఇతర మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. రాములు, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఆర్వోబి ల నిర్మాణానికి రూ.14.77 కోట్ల నిధులు విడుదల

నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, సెప్టెంబర్ 30 : నిజామాబాద్ జిల్లా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న రైల్వే క్రాసింగ్ ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిజామాబాద్ జిల్లాలోని మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణంతో పాటు వాటికి అనుసంధానంగా నాలుగు వరుసల రహదారుల నిర్మాణానికి రూ.14.77 కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, టిపిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చేసిన నిరంతర కృషి, ప్రభుత్వంతో జరిపిన సమన్వయ ప్రయత్నాల ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. మంజూరైన నిధుల వివరాలు: అర్సపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.8,48,65,952, మన్మాడ్--సికింద్రాబాద్ రైల్వే లైన్, నిజామాబాద్ బైపాస్ రోడ్డు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4,04,53,437, హైదరాబాద్--నిజామాబాద్ ప్రధాన రహదారిపై డిచ్‌పల్లి శివారు మాధవ్‌నగర్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2,24,67,543 మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణంతో పాటు వాటికి అనుసంధానంగా నాలుగు వరుసల రహదారుల అభివృద్ధికి మార్గం సుగమం కానుంది. ఈ నిర్మాణాలు పూర్తయితే రైల్వే గేట్ల వద్ద

వాహనాల నిరీక్షణ తగ్గడంతో పాటు జిల్లా ప్రజలు, ప్రయాణికులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. అత్యవసర సేవలు, నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులకు కూడా గణనీయమైన ప్రయోజనం చేకూరనుంది. జిల్లా అభివృద్ధికి దోహదపడే ఈ నిర్ణయంపై ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, కృషి చేసిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు మానుకోవాలి: ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఈ సందర్భంగా నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. జిల్లాలో కీలకమైన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి నిధులు విడుదల కావడం ప్రజల చిరకాల అవసరాన్ని నెరవేర్చే దిశగా ముందడుగు అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సహకరించాల్సిన ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ప్రజా అవసరాల కోసం నిధులు విడుదల చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుంటే, కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో ఇక్కడి బీజేపీ ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను నిర్వర్తించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.నిజామాబాద్ జిల్లాకు రావాల్సిన కేంద్ర నిధులను సాధించడంలో చిత్తశుద్ధి ఉంటే, బీజేపీ ప్రజాప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు విడుదల చేయించాలని సవాల్ విసిరారు. రాజకీయ విమర్శల కంటే ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

సుదూర వాణిజ్యంలో గుజరాత్ ది కీలక పాత్ర: హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్ సుచంద్ర ఘోష్

-గీతంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

-గీతం హైదరాబాద్ లో చరిత్ర, ఉన్నత విద్యపై రెండు కార్యక్రమాలు

పటాన్ చేరు, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో బుధవారం రెండు వేర్వేరు కార్యక్రమాలు జరిగాయి. ఆసియా అధ్యయన కేంద్రం (సీఏఎస్) ఆధ్వర్యంలోని పట్టణీకరణ, లింగం, కార్మిక (యూజీఎల్) సంభాషణల ఉపన్యాస శ్రేణిలో భాగంగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం, చరిత్ర విభాగం ప్రొఫెసర్ సుచంద్ర ఘోష్ ప్రసంగించారు. 'తొలినాళ్లలో గుజరాత్ లోని ఓడరేవు, అంతర్గత పట్టణ కేంద్రాల మధ్య వాణిజ్య నెట్ వర్కుల అమరిక' అనే అంశంపై ఆమె మాట్లాడారు. చారిత్రక కాలం నుంచి సుదూర వాణిజ్యంలో గుజరాత్ కీలక భూమిక పోషించిందని, భరుకచ్ఛ (బారిగజా), అనహిలపుర (అనహిలపట్టణం), సోమనాథ్ నగరాల ప్రాముఖ్యతను ఆమె వివరించారు. పెరిప్లస్ మారిస్ ఎరిథ్రాయి, టోలెమీ రచనలు, జాతక సాహిత్యం, శాసనాలు, కైరో జెనిజా పత్రాలు, పురావస్తు ఆధారాలతో గుజరాత్ దక్కన్, ఉత్తర భారతదేశం, ఎర్ర సముద్రం, పశ్చిమాసియా, హిందూ మహాసముద్రంతో అనుసంధానమై ఉండేదని తెలిపారు. భరుకచ్ఛ ప్రధాన ఓడరేవుగా, అనహిలపుర అంతర్గత వాణిజ్య కేంద్రంగా ఎదిగాయని పేర్కొన్నారు. ఈ సమావేశానికి డాక్టర్ ఎం.వి.శ్రీకాంత్, డాక్టర్ శ్రీజిత బసక్ అధ్యక్షత వహించగా, డాక్టర్ దేబ్రబ్రత చక్రవర్తి నిర్వహించారు. "గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026:" గీతంలో శిక్షణ, మార్గదర్శకత్వ, వృత్తిపరమైన సలహాల విభాగం (టీఎంసీజీ), ప్రత్యామ్నాయ వృత్తి సేవల విభాగం ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఫాల్-2027 లో విదేశాలలో ఉన్నత విద్యా ప్రవేశాలపై అవగాహన కల్పించేందుకు ఈ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, సింగపూర్, స్విట్జర్లాండ్, యూకే, యూఎస్ కు చెందిన విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొని మాస్టర్స్ ప్రోగ్రామ్స్, ప్రవేశ ప్రక్రియ, స్కాలర్ షిప్స్, ఫీజు మినహాయింపులపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ప్రారంభించగా, టీఎంసీజీ మేనేజర్ ఎస్. సఫా సమన్వయం చేశారు.

విద్యార్థులకు రెండో జత యూనిఫాంల పంపిణీ.

లోకల్ గైడ్/బంట్వారం: : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెండో జత యూనిఫాంలను పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ భ్రమరాంబ పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధితోపాటు వారి వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణకు యూనిఫాం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు రెండో జత యూనిఫాంలు అందడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

వర్గల్ సరస్వతి, కొమురవెల్లి మల్లన్న ఆలయాలలో అమీన్‌పూర్ మాజీ చైర్మన్

-తుమ్మల పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు

-ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థన

-అమీన్‌పూర్ అభివృద్ధే ధ్యేయం..తుమ్మల

పటాన్ చేరు, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వర్గల్ విద్యా సరస్వతి ఆలయం, కొమురవెల్లి మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట వర్గల్ క్షేత్రానికి చేరుకున్న తుమ్మల పాండురంగారెడ్డికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించారు. విద్యార్థులందరికీ చక్కటి విద్యా, విజ్ఞానం లభించాలని, భావితరాలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, అమీన్‌పూర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ..ప్రజా సేవే తన ధ్యేయమని, అమీన్‌పూర్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

జిల్లా వైద్యారోగ్య శాఖ, ఖమ్మం.

మామిళ్లగూడెం అర్బన్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు

ఖమ్మం, లోకల్ గైడ్ : ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ రామారావు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కేంద్రంలో జరుగుతున్న సాధారణ వ్యాక్సినేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రంలోని ఓపీ, ల్యాబ్ మరియు వ్యాక్సినేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వైద్య సిబ్బందికి ఇమ్యునైజేషన్ షెడ్యూల్ మరియు టీకాల అనంతరం చాలా అరుదుగా తలెత్తే దుష్ప్రభావాల సమర్థవంతమైన నిర్వహణపై పలు కీలక సూచనలు చేస్తూ రీ-ఎడ్యుకేట్ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ--- గర్భిణుల సంరక్షణ కోసం ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ల శాతాన్ని మరింతగా పెంచాలని ఆదేశించారు. పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల్లో సేవల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు మరియు నివారణపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబ) నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపి, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మామిళ్లగూడెం యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ శ్రావ్య, సీహెచ్‌వో సంధ్యారాణి, నర్సింగ్ ఆఫీసర్ నాగమ్మ, ఫార్మసిస్ట్ పి. లక్ష్మి, అకౌంటెంట్ నాగాలక్ష్మి, ఏఎన్ఎంలు రాజేశ్వరి, హేమలత, దయామణి, నాగరాణి, చంద్రమణి, భవాని మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి, ఖమ్మం జిల్లా.

బీఎస్పీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కట్టెల మల్లేశం

ఏకగ్రీవంగా ఎన్నిక; నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్

బహుజనుల బతుకులు మారాలంటే రాజ్యాధికారమే ఏకైక మార్గం: ఇబ్రాం శేఖర్

లోకల్ గైడ్ /వికారాబాద్ : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కట్టెల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా పాలన సాగిస్తున్న సంప్రదాయ పార్టీలు బహుజనులను (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను) కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని మండిపడ్డారు. అసలైన రాజ్యాధికారం దక్కినప్పుడే అట్టడుగు వర్గాల బతుకులు మారుతాయని స్పష్టం చేశారు. ఓటును కేవలం హక్కుగానే కాకుండా, పాలకులను మార్చే పదునైన ఆయుధంగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. ఓటును అమ్ముకోవడం అంటే మనల్ని మనం అమ్ముకోవడమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించిందని, ఆ ఓటే దేశ గతిని మార్చే ఏకైక శక్తి అని శేఖర్ ఉద్ఘాటించారు. "ఓటును అమ్ముకోవడం అంటే మనల్ని మనం అమ్ముకోవడమే" అని పేర్కొన్నారు. మాన్యవర్ కాన్షీరామ్, కుమారి మాయావతిల సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తూ, బీఎస్పీ బహుజనులకు ఆత్మగౌరవాన్ని అందిస్తోందన్నారు. జనాభా ప్రాతిపదికన ప్రతి వర్గానికి సంపదలో, పదవులలో సముచిత స్థానం దక్కాలని, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని వివరించారు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి అందించిన సుపరిపాలన తరహాలోనే తెలంగాణ గడ్డపై కూడా బహుజనుల రాజ్యం సాధించడమే ధ్యేయమని తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి: కట్టెల మల్లేశం తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కట్టెల మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, వికారాబాద్ జిల్లా నుండి ప్రజాప్రతినిధులను చట్టసభలకుంపేలా శ్రమిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, 4వ జోన్ ఇంచార్జ్ అంతటి నాగన్న, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, జిల్లా ఉపాధ్యక్షుడు చెట్టుకింద ఇసువప్ప, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ యు.రమేష్ బాబు, అధ్యక్షుడు శ్రీనివాస్, వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ జనార్ధన్, అధ్యక్షుడు మహేందర్, అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్, కొడంగల్ పట్టణ అధ్యక్షుడు దస్తప్ప, సీనియర్ నాయకుడు దప్పు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి...

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : సాధారణంగా సాగుచేసే వరి పత్తి మొక్కజొన్న కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బెల్లంపల్లి మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు మహేష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రత్నం సుకుమారి,రామగిరి బానేష్,అక్కల వెంకటేశ్వర్లు,దుర్గం లక్ష్మీనారాయణ,మహేష్ ప్రసాద్ తివారి,ఆత్మ చైర్మన్ లు ఆర్ సత్తయ్య,ఓడేటి హనుమంతు,సింగతి మురళి,రఘునందన్ రెడ్డి లతో కలిసి హాజరై స్టాళ్లను పరిశీలించి,మొక్కలు నాటారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రైతులు వరి,పత్తి పంటలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు.ఫర్టిలైజర్స్,సేంద్రియ వ్యవసాయం,పామాయిల్ సాగు,డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు,మత్స్యశాఖకు సంబంధించిన ఉత్పత్తులు,వ్యవసాయానికి ఉపయోగపడే ఎలక్ట్రానిక్ వాహనాలు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.సాంకేతికతతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని,ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని,ఉత్పాదకతను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ పరిస్థితులు,పంటలకు లభించే ధరలు,సాగు వ్యయం,నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిక లాభాలను అందించే పంటలను ఎంచుకోవాలని తెలిపారు.ఆయిల్ పామ్,పందిరి సాగు,పండ్ల సాగు వంటి పంటలపై దృష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.రైతులకు అవసరమైన సలహాలు,సూచనలు అందిస్తు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారుల కొరకు చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందని తెలిపారు.ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని సాగు ప్రణాళిక పకడ్బందీగా చేసుకోవాలని,నానో యూరియా,నానో డిఎపి వినియోగం వలన కలిగే లాభాలను రైతులకు వివరించాలని తెలిపారు.రైతుల కొరకు లక్షెట్టిపేటలో విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసామని,మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులు తెలుసుకోవాలని తెలిపారు.ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీ,సహకారాన్ని రైతులకు వివరించి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆరోగ్యమైన పంట ఉత్పాదకత పెంపొందించేలా అధికారులు,స్వయం సహాయక సంఘాల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.అదేవిధంగా సిర్పూర్ ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులు సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవాలని,ప్రజలకు ఆరోగ్యకరమైన,సహజసిద్ధమైన పంట ఉత్పత్తులను అందించేలా కృషి చేయాలని తెలిపారు.వరి,మొక్క,పత్తి వంటి సాధారణ పంటలే కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు.ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కల్పిస్తున్న అవకాశాలపై రైతులు చైతన్యవంతులు కావాలని,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,అధికారులు అందిస్తున్న పంట మెలకువలు,సూచనలను పాటిస్తు తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి సాధించి,ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రైతులు ముందుకు రావాలని తెలిపారు.అనంతరం జిల్లాలో ఉత్తమంగా వ్యవసాయం చేస్తున్న రైతులను శాలువాలతో సన్మానించారు.

రైతులకు సకాలంలో రుణాలు అందించాలి.

లోకల్ గైడ్/బంట్వారం : రైతులకు సకాలంలో రుణాలు అందించడంతో పాటు ఎరువుల కొనుగోలు, బుకింగ్‌కు సంబంధించిన ఫర్టిలైజర్ యాప్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచారం యాదగిరి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు రుణాలు, ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు, సొసైటీ సిబ్బంది అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బంట్వారం సొసైటీ అభివృద్ధి చెందుతూ రైతులకు పలు రకాల సహాయ సహకారాలు అందిస్తోందని యాదగిరి కొనియాడారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి అందుబాటులో ఉండేలా సేవలు మరింత విస్తరించాలని సూచించారు. సమావేశంలో మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాకం నరసింహులు, ఇసాక్, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఎంఈఓ సుధాకర్ తనిఖీ

లోకల్ గైడ్/బంట్వారం : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) మండల విద్యాధికారి సుధాకర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిర్వహిస్తున్న ఎల్ఐపీ కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం)ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతున్నదా.. మెనూ ప్రకారం ఆహారం వడ్డిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. భోజనం తయారీ, పరిశుభ్రత, వంటగది నిర్వహణపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.దండేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో పలు అంశాలపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని,మరో 2రోజులలో పురోగతిని స్పష్టంగా చూపించాలని అధికారులను ఆదేశించారు.సాదాబైనామా,భూ భారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను అనుసరించి నియమ నిబంధనల ప్రకారం పరిష్కరించాలని,మీ సేవా ధ్రువపత్రాలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి,నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు.జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రైండ్లగూడ గ్రామంలోని సర్వే నంబర్లు160,161కి సంబంధించిన అల్లం వారి కుంట అంశంపై ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై కలెక్టరేట్ సూపరింటెండెంట్ బి,జన్నారం నీటిపారుదల శాఖ ఎఈఈ లతో కలిసి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదుదారుల వాదనలు విని,సమస్యకు సంబంధించిన అంశాలను పరిశీలించి,జన్నారం తహసిల్దార్,మండల గిర్దావర్‌కు తదుపరి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,వంటశాల,తరగతి గదులు,రిజిస్టర్లు,పరిసరాలను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెను ప్రకారం సకాలంలో రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని,విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి...

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : గత బిఆర్ఎస్ తెలంగాణ సమాజంలో పక్కదారి పట్టించే గారడి మాటలతో ప్రజల మౌలిక సమస్యలైన, విద్య, వైద్యం, ఉద్యోగం,ఉపాధి,నీరు,గూడు లాంటి కనీస వసతులు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందడంతో పాటు అవినీతిలో కూరుకుపోయిందని ఫలితంగా ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఉపయోగించుకొని కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను,6గ్యారంటీలను విశ్వసించి పట్టం కడితే ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజలను గురిచేస్తుందని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,తాహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఒకటి రెండు హామీల అమలు తప్ప 6గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారని,ఫలితంగా ప్రజల యొక్క కొనుగోలు శక్తి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెరగటం లేదని,తెలంగాణ సమాజం తీవ్ర ఆర్థిక ఆందోళనతో జీవించే పరిస్థితిని గత 2సంవత్సరాల10నెలల కాలం పాలనలో స్పష్టమవుతుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేసి,ప్రజల జీవన ప్రమాణాలను పెంచి కొనుగోలు శక్తి పెంచే విధంగా విద్య,వైద్య,ఉద్యోగం,ఉపాధి,కూడు,గూడుకు ఏ విధమైన సంక్షోభంలేని తెలంగాణను తీర్చిదిద్దాలని కోరారు.60గజాల ప్రభుత్వం స్థలంలో ఇల్లు వేస్తున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,దుర్గం లక్ష్మి,కాంపల్లి రాధ,తొగరి రాహుల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం...

ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ గౌరవ అధ్యక్షులు, వర్కర్స్ తెలంగాణ యూనియన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్30 (లోకల్ గైడ్ న్యూస్) : బుధవారం రోజున వరంగల్ జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన ముఖ్యమైన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు టిడబ్ల్యు సి, ఎస్ డబ్ల్యు ఎఫ్ కూటమి బాణం గుర్తుకు ఓటు వేసి ఘన విజయం చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ గౌరవ అధ్యక్షులు, వర్కర్స్ తెలంగాణ యూనియన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బొంతు రామ్మోహన్ , అశ్వత్థామ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పాల్గొని ఆర్టీసీ కార్మికుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై కీలకంగా మాట్లాడారు.ఆర్టీసీ కార్మికుల ఐక్యతే బలం. కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యం. టి డబ్ల్యు యు-- ఎస్ డబ్ల్యు ఎఫ్ కూటమి బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపిద్దాం! ఈ కార్యక్రమంలో టి డబ్ల్యు యు జిల్లా సెక్రటరీ జితేందర్ రెడ్డి ఎస్ డబ్ల్యు ఎఫ్ సెక్రటరీ ఉపేందర్ చారి,పి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే...

మేయర్ దర్శి మధుకర్....

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమైనవే అని మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ అన్నారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ సెలక్షన్ పోటీలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్యలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతు క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు,గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.ప్రతి క్రీడాకారుడు పట్టుదల,క్రమశిక్షణతో సాధన చేస్తు క్రీడల్లో రాణించాలని,తద్వారా తమ తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.జోనల్ స్థాయి నుండి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి వరకు ఎదిగి మంచిర్యాల జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు.క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి సరైన వేదిక కల్పిస్తున్న క్రీడల నిర్వాహకులను,క్రీడా ఉపాధ్యాయులను మేయర్ అభినందించారు.విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోను రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు చిందం సత్యవతి,నమ్మయ్య,శ్రీ లక్ష్మి,క్రీడా ఉపాధ్యాయులు,నిర్వాహకులు, విద్యార్థులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జమిస్తాపూర్ పంచాయతీలో నిధుల వినియోగంపై అధికారుల పరిశీలన

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం జమిస్తాపూర్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం తెలకపల్లి ఎంపీఓ వెంకటయ్య జమి స్తాపూర్ గ్రామపం చాయతీని సందర్శించి, పంచాయతీ నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బోయరాములు,బోయమహేష్‌లుఎంపీఓవెంకటయ్యను కలిసి జమిస్తాపూర్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీకి వచ్చిన నిధులు, వాటి ద్వారా చేపట్టిన పనులు, ఖర్చులకు సంబంధించిన అంశాలపై తమకు ఉన్న సందేహాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకున్నారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందించి, అధికారుల దృష్టికి విషయాలను తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జమిస్తాపూర్ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కూడా పాల్గొని సంబంధిత వివరాలను అధికారులకు అందజేశారు. అయితే గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎవరూ కార్యక్రమానికి హాజరు కాలేదు.నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల పరిశీలన అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై అధికారులు వాస్తవాలను నమోదు చేసుకుని తదుపరి చర్యల కోసం నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలుస్తోంది.'

జర్నలిస్టుల హక్కుల కోసం ..
అక్టోబర్ 2 న గాంధీ జయంతి నాడు నిరసన !

ఆరు డిమాండ్లపై తక్షణ జోక్యం అవసరం

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

లోకల్ గైడ్/ సంగారెడ్డి : జర్నలిస్టుల హక్కులను సాధించడానికి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పిలుపుమేరకు అక్టోబర్ 2 న గాంధీ జయంతి నాడు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు టి యు డబ్ల్యు జే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్దిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్ తెలిపారు. డిమాండ్స్ డే లో భాగంగా జాతిపిత గాంధీజీ విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి చెప్పారు. ఇటీవల బెంగళూరు లో నిర్వహించిన ఐజేయు కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడంపై సమావేశం ఖండించిందని అన్నారు. పెద్ద ఎత్తున నిరసన తెలిపాలని నిర్ణయించిందన్నారు. బెంగళూరు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గాంధీ జయంతి నాడు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్ తో పాటు జిల్లాలోని జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొంటారని యాదగిరి అన్నారు. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ కు, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రం సమర్పిస్తామని చెప్పారు. ప్రధాన డిమాండ్లు ఈ కింది విధంగా ఉన్నాయని వివరించారు.ముఖ్యంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.మీడియా సిబ్బందికి రక్షణ కల్పించాలి.అందుకు ప్రత్యేక చట్టం తేవాలి. రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలి. నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి. జర్నలిస్టుల భద్రతా కోసం చట్టం తేవాలి అని యాదగిరి డిమాండ్ చేశారు. మీడియా నిపుణులు ఎదుర్కొంటున్న కీలకమైన నిర్మాణాత్మక చట్టపరమైన సమస్యలపై తక్షణం కేంద్రం జోక్యం కోరుతున్నామన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ఈ విషయంలో స్పందించాల్సిందిగా తమ సంఘం కోరుతుందన్నారు.పత్రికా స్వేచ్ఛను,మీడియా కార్మికుల సామాజిక-ఆర్థిక భద్రతను పరిరక్షించడానికి కీలకమైన ఆరు ముఖ్యమైన డిమాండ్లను కేంద్రం వెంటనే పరిష్కరించాలని యాదగిరి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు, ఇళ్లస్థలాలు ఇవ్వాలి. ఉద్యోగులకు ఇస్తున్న విధంగా హెల్త్ కార్డులు ఇచ్చి,క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని టీయూడబ్ల్యూజే కోరుతోందని యాదగిరి పేర్కొన్నారు.

వైభవంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 30 లోకల్ గైడ్ : తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో బుధవారం జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, ప్రభుత్వ పథకాల సమాచారం వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయి కిసాన్ మేళాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ విధానాలు, ప్రభుత్వ పథకాలు, రాయితీలు తదితర అంశాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలో వ్యవసాయ మరియు

అనుబంధ శాఖలకు సంబంధించిన 42 ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు. వీటిని పెద్ద సంఖ్యలో రైతులు సందర్శించి, వివిధ పంటల సాగు విధానాలు, వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు, అనుబంధ రంగాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజగౌడ్, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్, సుధాకర్, శ్రీనివాస్, అనంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కిసాన్ మేళా

2026లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు.

లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి : కామారెడ్డి: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో కళాభారతిలో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు పాల్గొని ప్రసం గించారు.ఈ సందర్భంగా వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరంపై ఆయన మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, మున్సిపల్ చైర్మన్ ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజగౌడ్, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్, సుధాకర్, శ్రీనివాస్, అనంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ట్రైనీ ఐఏఎస్ రవి తేజతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్..97 మందిపై కేసులు

-ఏడిసిపి..జి. నరేందర్

సైబరాబాద్, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్, జి.నర్సింహాందర్ ఈ డ్రైవ్‌లో భాగంగా 97 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.76 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,15 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే-79 మంది 36 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,-12 మంది 201 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -06 మంది 301 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత-2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం 2026 సెప్టెంబర్ 21నుండి 2026 సెప్టెంబర్ 26 వరకు89 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. ముగ్గరికి జరిమానా, జైలు శిక్ష, 01 ఓ జరిమానా, సోషల్ సర్వీస్,85 మందికి జరిమానా విధించబడి నట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

సూక్ష్మ నీటి సేద్యంతో పంట దిగుబడి, రైతుల ఆదాయం పెరుగుతుంది

డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నాబార్డ్ జిల్లా అధికారి క్రిష్ణ తేజ

లోకల్ గైడ్ /సంగారెడ్డి: సూక్ష్మ నీటి సేద్యం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల దిగుబడిని పెంచుకోవచ్చని నాబార్డ్ జిల్లా అధికారి క్రిష్ణ తేజ పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని రైతులు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు.బుధవారం నాబార్డ్ జిల్లా అధికారి క్రిష్ణ తేజ, జిల్లా ఉద్యానశాఖ అధికారి సోమేశ్వరరావుతో కలిసి సంగారెడ్డి జిల్లాలోని చౌటకూరు, కంది, సంగారెడ్డి, సదాశివపేట తదితర మండలాల్లో పర్యటించారు. ఉద్యానశాఖ ద్వారా నాబార్డ్ సహకారంతో అమలు చేస్తున్న తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద లబ్ధి పొందిన రైతుల ఆయిల్‌పామ్, చెరుకు తదితర పంట తోటలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా తోటల్లో ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడారు. డ్రిప్ ఇరిగేషన్ వినియోగం ద్వారా పంటలకు అందుతున్న ప్రయోజనాలు, నీటి వినియోగం, దిగుబడి, సాగు ఖర్చులలో వస్తున్న మార్పుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలకు అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించడం వల్ల 20 నుంచి 30 శాతం వరకు అదనపు దిగుబడి పొందుతున్నామని రైతులు తెలిపారు. అంతేకాకుండా కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంట సాగు వ్యయం తగ్గి, నికర ఆదాయం పెరుగుతోందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యానశాఖ అధికారి సోమేశ్వర్ రావు మాట్లాడుతూ, తక్కువ నీటితో పంటలకు అవసరమైన తేమను సమర్థవంతంగా అందించేందుకు సూక్ష్మ నీటి సేద్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్, చెరుకు వంటి పంటల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి పొదుపుతో పాటు పంటల ఉత్పాదకత, రైతుల ఆదాయం పెంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ నీటి సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారులు సమత, అనూష రెడ్డి, సునీత, డ్రిప్ ఇంజినీర్ ఉమ, ఫినోలెక్స్ మరియు కుమార్ డ్రిప్ కంపెనీల ప్రతినిధులు మహేష్, రాహుల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవా 2026

- పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి సీఎంసీ ప్రాధాన్యత

-సఫాయి మిత్ర సురక్షా శిబిరాలు నిర్వహించిన సీఎంసీ

-ఆరోగ్య పరీక్షలు, సంక్షేమ పథకాల నమోదు



సైబరాబాద్, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): స్వచ్ఛతా హి సేవా 2026లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో సఫాయి మిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిబిరాలు (పారిశుధ్య కార్మికుల సంక్షేమ శిబిరాలు) నిర్వహించారు. పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యం, భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ శిబిరాలను ఏర్పాటు చేశారు. సీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ పారిశుధ్య కార్మికుల అంకితభావ సేవలను గుర్తించి సఫాయి మిత్రలను సత్కరించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారు అందిస్తున్న నిరంతర సేవలను అభినందించారు. ఈ శిబిరాల ద్వారా ఒకే వేదికపై పలు సేవలు అందించారు. ముఖ్యంగా: సఫాయి మిత్రలు, వారి కుటుంబ సభ్యులకు సింగిల్-విండో ఆరోగ్య పరీక్షలు, పీఎంఎవై, ఆయుష్మాన్ భారత్, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన వంటి సంక్షేమ పథకాల్లో ప్రత్యక్ష నమోదు, పని సమయంలో భద్రత కోసం పీపీఈ కిట్ల పంపిణీ, నగరం నిత్య కార్యకలాపాలు ప్రారంభించేలోపే పారిశుధ్య కార్మికులు విధుల్లో నిమగ్నమై రహదారుల శుభ్రత, వ్యర్థాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం, భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మరింత పరిశుభ్రమైన, బాధ్యతాయుతమైన, మానవీయ సైబరాబాద్ నిర్మాణానికి సీఎంసీ కృషి చేస్తోందని కమిషనర్ తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమ్మ రెంరెడ్డి

బాలాజీనగర్‌లో సీఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన..

ఆక్రమణల తొలగింపునకు ఆదేశం

-రూ.66 లక్షలతో పూర్తయిన సీసీ రోడ్లను పరిశీలించిన సీఎంసీ కమిషనర్

సైబరాబాద్, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ బాలాజీనగర్‌లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఇతర అధికారులతో కలిసి పౌర మౌలిక వసతులు, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. విజయదుర్గ టిఫిన్ సెంటర్ రోడ్డు, వార్డు ఆఫీస్ రోడ్డులో సుమారు రూ.66 లక్షల అంచనా వ్యయంతో పూర్తయిన సీసీ రోడ్డు పనులను కమిషనర్ పరిశీలించారు. రోడ్లు, ప్రజా స్థలాలకు ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్లు, ప్రజా స్థలాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం

మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత

పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్) : రానున్న బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 9, 10వ వార్డుల అనుసంధానంగా ఉన్న కుంటకట్టను జెసిబి సహాయంతో శుభ్రపరచి కట్టపైకి వెళ్లేలా రహదారిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఆధునికరిస్తున్నట్లు వివరించారు.మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ వేడుకకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దని లక్ష్యంతో వార్డులో కాలనీలను శుభ్ర పరచడంతో పాటు కట్ట వరకు చక్కటి రహదారి నిర్మాణం చేపట్టి కట్టపై విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు పండుగ సమయంలో విద్యుత్ కాంతులతో అద్భుతంగా మలుస్తున్నట్లు తెలిపారు. అన్ని వసతులు కల్పించి బతుకమ్మ పండుగ విజయవంతంగా మహిళలు నిర్వహించుకునేలా చర్యలు చేపడతానని తెలిపారు.

నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం, సెప్టెంబరు,30: లోకల్ గైడ్ : ఖమ్మం : నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ -- 2026లో నారాయణ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అక్షర గోకుల , రుషిత , జైత్ర యాదవ్ , కార్తీక్ నందన్ , గోల్డ్ మెడల్ మరియు జ్ఞాన శ్రీ, రిషిత , భవిష్ , విశాంత్ , కృష్ణ సాయి , సత్య సందేశ్ సిల్వర్ మెడల్స్ సాధించారు . సెప్టెంబర్ 27న హన్మకొండ జిల్లా కాజీపేటలోని ఏ.జి.ఆర్ గార్డెన్స్ భట్టుపల్లి వద్ద నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో వివిధ కరాటే విభాగాల్లో విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు . దేశవ్యాప్తంగా పాల్గొన్న క్రీడాకారుల మధ్య పోటీ పడి ఈ ఘనత సాధించడం పట్ల ఖమ్మం నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు . విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన సహకారం అందిస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జీ నవీన్ కుమార్ , కరాటే మాస్టర్ ఉపేందర్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 30 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవల తీరును పరిశీలించారు. కార్యాలయంలోని వివిధ రికార్డులు, దస్త్రాలు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కార్యాలయ రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో ప్రజలకు సంబంధించిన సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో కొనసాగుతున్న భూసేకరణ పనుల ప్రగతిని సమీక్షించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ దస్త్రాల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తాసిల్దార్ గంగ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, ఎంపీడీవో ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గ్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్..

భారతి పెండెన్సీ, రీ-సర్వే పెండింగ్‌లో ఉన్న

వివిధ ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ..కి సూచనలు..

ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చూపాలన్న జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి..

లోకల్ గైడ్ న్యూస్ 30 కొందుర్గ్ : రంగారెడ్డి జిలా అదనపు కలెక్టర్ కె.చంద్రా రెడ్డి కొందుర్గ్ మండల. తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక.తనికి చేశారు కార్యాలయాలలో జరుగుతున్న. వివిధ ప్రభుత్వ కార్యకలాపాలను పరిశీలన చేసి కార్యాలయం లోని అధికారులకు పలు సూచనలు చేశారు పెండింగ్ ప్రజా దరఖాస్తులను పది రోజుల్లో పరిష్కరించాలి. రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. భూ భారతి పెండెన్సీ, రీ-సర్వే పనుల పురోగతి, మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు, కల్యాణలక్ష్మి,/షాదీ ముబారక్ దరఖాస్తుల స్థితిగతులు, ఎఫ్-లైన్ పిటిషన్ల పరిష్కారంపైసమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ సిబ్బందిని ఆదేశించారు.సమీక్షించిన అన్ని అంశాల్లో ఉన్న పెండెన్సీలను 10 రోజుల్లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ప్రతి అంశంపై తీసుకున్న చర్యలు, సాధించిన పురోగతిపై సమగ్ర కంప్లయన్స్ నివేదికను సమర్పించాలని ఆదేశించారు.పెండింగ్ కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు...

లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు తప్పనిసరి

వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్‌లలో

ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు

లేఔట్ దరఖాస్తులపై సంయుక్త తనిఖీ నివేదికలను

అక్టోబర్ 15లోగా సమర్పించాలి

జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో

పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 30: లోకల్ గైడ్ : లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పెండింగ్‌లో ఉన్న లేఔట్ అనుమతులపై సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలు, ఎన్ఓసీల స్థితిగతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ లేఔట్ కమిటీ సమావేశం అనంతరం అనుమతులు మంజూరైనప్పటికీ కొంతమంది దరఖాస్తుదారులు ఆన్లైన్‌లో అనుమతులు మంజూరు కాలేదని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇకపై లేఔట్ కమిటీ ఆమోదం పొందిన వెంటనే సంబంధిత ఆన్లైన్ మంజూరు ప్రక్రియను మూడు రోజుల్లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లేఔట్ అనుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలన, సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత లేఔట్ భూమి చెరువులు, నీటి వనరులు, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను పరిశీలించి అవసరమైన ఎన్ఓసీలు, నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు.లేఔట్ కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లేఔట్‌లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.లేఔట్‌లో స్ట్రీట్ లైట్స్, సీవరేజ్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు జారీ చేయరాదని స్పష్టం చేశారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు, నీటి ప్రవాహ మార్గాలు ఉన్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని తెలిపారు. అనుమతులు మంజూరు చేసిన అనంతరం కూడా వాటిలో పేర్కొన్న నిబంధనలను లేఔట్ అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నివేదికలకు స్పష్టమైన కాలపరిమితి విధించి, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే సంయుక్త పరిశీలన అవసరమైన లేఔట్లకు సంబంధించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టులను అక్టోబర్ 15వ తేదీలోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసన విజయవంతం చేయాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్30(లోకల్ గైడ్ న్యూస్) : హన్మకొండ అర్బన్: జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే 'డిమాండ్ల దినోత్సవం'ను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి ఊటుకూరు సాయిరాం కోరారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మీడియా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్, గుర్తింపు కార్డులు, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్ల వెంకటరమణ, టీ యూ డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పి.వి. మదన్ మోహన్, తోట సుధాకర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ కంకణాల సంతోష్, వేణుమాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య , బొల్ల అమర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్30(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండలోని ప్రముఖ శైవక్షేత్రం వేయి స్తంభాల గుడి రుద్రేశ్వరాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేపడుతున్న ఏర్పాట్లను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ప్రతి సంవత్సరం సొంత ఖర్చులతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా అమ్మవారి పూజా వేదిక, అలంకరణలు, భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కేంద్ర పురావస్తు శాఖ (ఏ ఎస్ ఐ) ఆధీనంలో ఉన్న ఆలయం కావడంతో, ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సంబంధిత పురావస్తు శాఖ అధికారులకు తెలియజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పూజా కార్యక్రమాలకు అవసరమైన అనుమతులు, ఇతర అంశాలపై అధికారులతో చర్చించారు.శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు, నిర్వాహకులకు సూచించారు.ఎమ్మెల్యే వెంట పిసిసి మెంబెర్ బత్తిని శ్రీనివాస్ రావు,తోట పవన్ ,శ్రీకర్,రవీందర్ రెడ్డి ,కుమార్ యాదవ్,రాజు,సతీష్, తో పాటు అధికారులు ఉన్నారు.

కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు సేవించ వద్దని అవగాహనాసదస్సు నిర్వహించిన రు

లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి : మైనర్ డ్రైవింగ్ చేయవద్దని.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 మాదక ద్రవ్యాల నిర్మూలన టోల్ ఫ్రీ నం.1908 ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని అత్యవసర సమయంలో డైల్ 112 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ నం: 8712686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని దొంగ తనాలపై తగు జాగ్రతలు తీసుకువాలని గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్.రామంచ తిరుపతి.ఖ.శేషరావు కానిస్టేబుల్స్.ప్రభాకర్. సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి షి టీమ్ సభ్యులు రాజ.భూమయ్య.బొజ.ప్రవీణ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు పాల్గొన్నరు

పాస్టర్, అతని కుటుంబం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

పెదామాము డేవిడ్ రాజు,

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : సొంత గృహంలో ప్రార్థనలు చేసుకుంటున్నా పాస్టర్ కుటుంబం పై మహిళల, యువకులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ దళిత క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదామాము డేవిడ్ రాజు, సాగర్ నియోజక వర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు దుబ్బ డేవిడ్ రాజ్ అధికారులను కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించి అనంతరం. కలెక్టరేట్ ఆవరణలో యు డి సి ఎఫ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండలం కుర్మేడు గ్రామం లో ఒక పాస్టర్ పై కొంతమంది యువకులు వారి వసతి గృహం లో ప్రార్థన చేస్తుండగా పాస్టర్ కుటుంబం అక్కడ ఉన్న మహిళలపై , యువకుల పై దాడి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు జనావాసాల దగ్గర ప్రార్థన చేసుకోవడం నేరం గా చూడటం సరే ఇది కాదన్నారు. ఇది అన్యమత ప్రచారం గా భావించి గృహాల్లో అనేకులు వచ్చి రాళ్ళు విసిరి, గృహం లోని కిటికీలు , సామాను లు ధ్వంసం చేసి, అక్కడ బయాంత్రతుల కు సృష్టించడం చట్టరీత్యా నేరమన్నారు . ఈ దాడులు క్రైస్తవులందరి మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని క్రైస్తవుల పై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో క్రైస్తవులపై ఇలాంటి దాడులు జరిగితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాలియా మండల అధ్యక్షులు ఏపీ ప్రభాకర్, నిడమనూరు మండలం అధ్యక్షులు యోహాను, వైస్ ప్రెసిడెంట్ బొజ్జ విజయ రాజు, పాస్టర్ జీవన్, రవి కుమార్, ఎలీషా రావు, రాజ్ పాల్ క్రిస్టియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగా నాయక్‌కు ఘనంగా సన్మానం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : టీజీఎస్ఆర్టీసీలో 35 సంవత్సరాల పాటు డ్రైవర్‌గా సేవలందించి కొర్ర లింగా నాయక్ బుధవారం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా నల్లగొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య ఘనంగా సన్మానించారు. డిపో ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో లింగ నాయక్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీకి అందించిన సేవలను అభినందించారు, అనంతరం టీఎన్జీవో భవనంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ ప్రవీణ్ నాయక్, జగన్ సింగ్ నాయక్, రమావత్ నాగార్జున నాయక్, నరసింహా నాయక్, ఆంబోతు లచ్చు నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, ఇస్లావత్ బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

30 కిలోల కుస్తీ పోటీల్లో నిత్యకు బంగారు పథకం.

మహేశ్వరం, (లోకల్ గైడ్): 30 కిలోల కుస్తీ పోటీల్లో శ్రీరాంకాలనీకి చెందిన నెమలిగారి నిత్య బంగారు పథకం సాధించింది. వల్ల యువతి యువకులు ఆరోగ్యావంతులుగా ఉంటారని నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర రెస్లింగ్ అకాడమీ ఇస్నాపూర్ వారు పుప్పాల గూడ ప్రభుత్వ కాంప్లెక్స్ లో నిర్వహించిన కుస్తీ పోటీలో వివిధ ప్రాంతాల్లో నీ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. 70 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో మహేశ్వరం మండలం జలపల్లి శ్రీ రామ కాలనీ కి చెందిన నెమలి గారి నిత్య 30కేజీ ల కుస్తీ పోటీ విభాగంలో లో బంగారు పతకం సాధించి రాష్ట స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక అయ్యింది . జిల్లాలోనే మొదటి స్థానంలోనిలిచిన నెమలిగారి నిత్యకు, ఇందుకు సహకరించిన టి.జి.స్. డబ్ల్యూ.ఆర్. ఎస్ (బాలికల) బంట్వారం స్కూల్ ప్రిన్సిపాల్ ఎ స్. సునీత ,పి ఈ టి. టీచర్ స్వప్న కుమారి, అకాడెమీ కోచ్ ప్రియాంకల కృషి వల్లే ఈ ఘనత సాధించడం జరిగిందని నిర్వాహకులు ప్రశంసించారు.

చందాపూర్ గ్రామంలో నరేందర్ రెడ్డి గారిని మరియు నాసిర్ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి : తాడ్వాయి మండలం , చందాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి గారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడటం తో నరేందర్ రెడ్డి గారిని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు పరామర్శించడం జరిగింది. అదేవిధంగా చందాపూర్ గ్రామ మైనారిటీ సెల్ అధ్యక్షులు శ్రీ నాసిర్ గారు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, జరిగిన ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనరు

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రేమ్ కిరణ్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ు: తమ విధినిర్వహణలో చేసిన సేవలే ఉద్యోగ విరమణ తర్వాత మంచి గుర్తింపునిస్తాయని నల్గొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జడ్పీ సీఈఓ ప్రేమ్ కిరణ్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ సూపరిండెంట్ గడుసు సురేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గడుసు సురేందర్ రెడ్డి తన ఉద్యోగ కాలంలో ఎటువంటి మచ్చ లేకుండా ఒక్క మెమో కూడా లేకుండా నిబద్ధతతో నిజాయితీతో ఉన్నతాధికారుల సూచనలు సలహాలతో విధులు నిర్వహించారని అన్నారు. నల్లగొండ జిల్లా మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ సి మోహన్ ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు యాకూబ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సోమేశ్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల సైదులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణకు పచ్చని బాట..

ఎఫ్‌సీఐలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : "పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చు" అని ఎఫ్‌సీఐ నల్గొండ డీఎం సుబీన్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా --2026లో భాగంగా బుధవారం భారత ఆహార సంస్థ , నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఏజీఎం డా. రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలకమని అన్నారు. స్వచ్ఛతతో పాటు పచ్చదనం, పర్యావరణ బాధ్యతపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు విద్యాసాగర్, కె. కృష్ణమూర్తి, ప్రకాశ, రత్న స్వప్న, రవి కుమార్, ఏడుకొండలు, రాము, టెక్నికల్ ఉద్యోగుల సంఘం రీజినల్ సెక్రటరీ ఫరీద్, బాబీ నాయక్, సతీష్ రెడ్డి, రమేష్, క్రాంతి, హిమబిందు, రమ్య, నీరజ, కీర్తన తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ కార్యాలయ పరిసరాలను పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేశారు.

ఉద్యోగ విరమణ పొందిన తహసిల్దార్లను సత్కరించిన జిల్లా కలెక్టర్

ప్రజాసేవలో అందించిన సేవలు, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

లోకల్ గైడ్ /సంగారెడ్డి : బుధవారం ఉద్యోగ విరమణ పొందిన నాల్కల్ తహసిల్దార్ బి. ప్రభులు, చౌటకూర్ తహసిల్దార్ కిష్టయ్య లకు సంగారెడ్డి కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, తహసీల్దార్లు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారికి కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన కిష్టయ్య, బి. ప్రభులును శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమైన ప్రక్రియ అని అన్నారు. ఉద్యోగ కాలంలో విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, అంకితభావం, ప్రజాసేవలో అందించిన సేవలే వారి సేవా ప్రస్థానానికి నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు. బి. ప్రభులు, కిష్టయ్య లు తమ బాధ్యతలను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు. ఉద్యోగ జీవితంలో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వర్తించిన తాసిల్దార్లు పదవీ విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, తమకు నచ్చిన వ్యాపకాలతో మానసిక ప్రశాంతతతో కూడిన ఆరోగ్యకరమైన జీవితాన్ని సాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్లు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది బి. ప్రభులు, కిష్టయ్య లను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, ఆర్. పాండు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం...

రోగిని ఎమ్మెల్యే ఇంటికి తీసుకువెళ్లిన బంధువులు..

వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో

పోలీసులకు సమాచారం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన బూక్యా బుజ్జి (55)కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది.మంగళవారం రాత్రి ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు.తన తల్లికి వెంటనే చికిత్స అందించాలని కుమారుడు బూక్యా రాజ్‌కుమార్ ఆసుపత్రి సిబ్బందిని వేడుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అయితే కిడ్నీ సంబంధిత సమస్యలకు అవసరమైన డయాలసిస్ సౌకర్యం అందుబాటులో లేదని,వైద్యులు కూడా అందుబాటులో లేరని చెప్పి హైదరాబాద్,వరంగల్‌కు వెళ్లాలని సూచించినట్లు వారు పేర్కొన్నారు.వారి ఆర్థిక పరిస్థితుల కారణంగా హైదరాబాద్ లేదా వరంగల్‌కు వెళ్లే పరిస్థితి లేదని,కనీసం కరీంనగర్‌కు తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని రాజ్‌కుమార్ కోరినట్లు తెలిపారు.ఈ విషయమై ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన వైద్య సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ,అప్పటివరకు వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు ఎవరు అందుబాటులోకి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.అసహనానికి గురైన రోగి బంధువులు ఆ రోగిని వీల్ చైర్ లో 3కిలోమీటర్ల దూరంలోని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు ఇంటికి తీసుకువెళ్లారు.ఆ సమయంలో ఎమ్మెల్యే కు సంబంధించిన వ్యక్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించి వారికి సహాయం చేయాలని సూచించారు.వెంటనే స్థానిక పోలీసులు రంగంలోకి దిగి బాధితులతో మాట్లాడి,సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ బుజ్జికి సంబంధించిన కుటుంబ సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో పరిస్థితి సద్దుమణగలేదు.దీంతో చివరకు తప్పనిసరి పరిస్థితుల్లో అర్ధరాత్రి ఆర్ఎంఓ శ్రీధర్ రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు.అదే అర్ధరాత్రి ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న ఆర్ఎంఓ శ్రీధర్ బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి బాధితులను ఒప్పించి తిరిగి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చి ప్రస్తుతం ఐసీయులో చికిత్స అందిస్తున్నారు.కిడ్నీ సంబంధిత వ్యాధికి అవసరమైన వైద్య సదుపాయం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలోనే అందుబాటులో ఉందని ఆర్ఎంఓ శ్రీధర్ తెలిపారు.దీంతో బాధితురాలిని మంచిర్యాల నుండి హైదరాబాద్‌కు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసారు.ఏదేమైనా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సకాలంలో వైద్యం అందగా అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారని,మరి కొంతమంది మరణిస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రులలో సకాలంలో రోగులకు వైద్యం అందించి సేవలందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రూ. 6.5 కోట్లతో విద్యుత్ రంగానికి మహర్దశ

కావడిగుండ్ల, తిరుమలకుంటలలో 33/11 కేవీ ఉపకేంద్రాలు ప్రారంభం

గంగారం వరకు 5.4 కి.మీ నూతన విద్యుత్ లైన్ ఛార్జ్

గిరిజన ప్రాంతాల్లో తీరనున్న లో-వోల్టేజ్ సమస్య

ఏడీఈ వెంకటరత్నం

లోకల్ గైడ్ : అశ్వారావుపేట మండల పరిధిలోని మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దాదాపు రూ. 6.5 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుత్ మౌలిక వసతుల పనులు పూర్తి కావడంతో, నూతనంగా నిర్మించిన కావడిగుండ్ల, తిరుమలకుంట 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను టీజీఎన్‌పీడీసీఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వి. మోహన్ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట విద్యుత్ శాఖ ఏడీఈ బి. వెంకటరత్నం మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో నిర్మించిన ఈ రెండు సబ్‌స్టేషన్లను విజయవంతంగా ఛార్జ్ చేసి వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. దీనితో పాటు అశ్వారావుపేటలోని 220/132/33 కేవీ ప్రధాన విద్యుత్ కేంద్రం నుంచి 33/11 కేవీ గంగారం ఉపకేంద్రం వరకు నిర్మించిన 5.4 కిలోమీటర్ల మేర 33 కేవీ విద్యుత్ లైన్‌ను కూడా విజయవంతంగా ఛార్జ్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

రైతులు, గిరిజనులకు తీరనున్న కష్టాలు

ఈ ప్రాజెక్టులతో వినాయకపురం సెక్షన్ పరిధిలోని పలు గిరిజన గూడేలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఏళ్ల తరబడి వేధిస్తున్న లో-వోల్టేజ్, సరఫరా అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుంది. భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా లోడ్ మేనేజ్‌మెంట్ చేపట్టడానికి ఈ నూతన ఉపకేంద్రాలు వెన్నెముకగా నిలుస్తాయని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. మహేందర్, డీఈలు బి. వెంకటేశ్వర్లు, జె. భద్రు పవర్, ఏడీఈలు బి. రాంబాబు, మానస, ఏఈలు కే. వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నరసింహారావు, మేఘన, కావడిగుండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, కల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రజలు ఆయురారోగ్యాల తో ఉండాలని ప్రత్యేక పూజలు.

వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 30 : శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దర్శించుకున్నారు. శ్రీశైలంలో ఎమ్మెల్యే క్షీరాభిషేకం, జలాభిషేకం, పత్ర పుష్పాలతో అభిషేకాలు సమర్పించారు.పూజ కార్యక్రమం తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి ఆశీస్సులతో వనపర్తి జిల్లా ప్రజలంతా సుఖశాం తులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యా లతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కృష్ణపక్ష చవితి తిథి కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీశైల క్షేత్రంలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రశాంతతను కలిగించిందని ఆయన భక్తి ప్రపత్తులతో చెప్పారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి కృపాకటాక్షాలు వనపర్తి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన శివపార్వతులను భక్తి శ్రద్ధ లతో ప్రార్థించానని చెప్పారు. అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ దైవ దర్శనం లో ఎమ్మెల్యే పాటు సాయి చరణ్ రెడ్డి దంపతులు , మనిగిల్ల తిరుపతిరెడ్డి, పీ ఏ గోపాల్, ఫోటో గ్రాఫర్ లు ఉన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు సర్పంచ్ రంజిత్ కుమార్ పిలుపు

తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా దరఖాస్తుల అందజేత.. సర్పంచులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్ న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు గ్రామపంచాయతీల పరిధిలో విస్తృతంగా చర్యలు చేపట్టాలని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ కోరారు. బుధవారం కారేపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దరఖాస్తు ఫారాలను భూక్య రంజిత్ కుమార్ స్వీకరించారు. అనంతరం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పట్టభద్రులకు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు తహసీల్దార్ కార్యాలయం నుంచి దరఖాస్తు ఫారాలను తీసుకుని తమ పంచాయతీ పరిధిలోని పట్టభద్రులకు అందజేయాలని రంజిత్ కుమార్ కోరారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకునేలా గ్రామస్థాయిలో చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

నేడే ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1ర్ సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమము ఉదయాదిత్య భవన్ నందు ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బడుగు చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరుగుతుంది ఈ సంవత్సరం దీర్ఘాయువు యుగం సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థల పునరాలోచన అనేటువంటి దీంతో 2026 సంవత్సరం ద్వారా వయోవృద్ధుల యొక్క ఆయుష్షుని పెంచాలి అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమము సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మరియు మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వయోవృద్ధులు పాల్గొని వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం , పరిష్కారానికి కృషి చేస్తున్న వయోవృద్ధులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిని లావణ్య కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

కిటకిటలాడుతున్న తిరుమల గిరులు..

సర్వదర్శనానికి పోటెత్తిన భక్తులు..దర్శనానికి ఎంత సమయం పడుతుందంటే..!

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

సర్వదర్శనానికి 24 గంటల సమయం

వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి బయటకు చేరిన క్యూలైన్లు

మంగళవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.22 కోట్లు

తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు కాంప్లెక్స్ వెలుపలి వరకు విస్తరించడంతో తిరుమల గిరులు భక్తజనసందోహంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపిస్తున్నాయి.దర్శన టికెట్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు నిరంతరం సేవలందిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాదం, మంచినీరు, పాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. మంగళవారం ఒక్కరోజే 77,082 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు టీటీడీ గణాంకాలు వెల్లడించాయి. వీరిలో 34,039 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.22 కోట్లుగా నమోదైంది. భక్తుల రద్దీ దృష్ట్యా అందరూ సంయమనం పాటించి, క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మరో అంతర్జాతీయ సర్వీస్

హైదరాబాద్ నుంచి తాష్కెంట్‌కు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం

సెంట్రమ్ ఎయిర్ ఆధ్వర్యంలో వారానికి రెండుసార్లు నడవనున్న విమానాలు

దక్షిణ భారతదేశం, మధ్య ఆసియాను కలిపే తొలి డైరెక్ట్ సర్వీస్ ఇదే

మొత్తం 27 అంతర్జాతీయ గమ్యస్థానాలకు చేరిన హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నెట్‌వర్క్

ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌కు హైదరాబాద్ (శంషాబాద్) నుంచి నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. 'సెంట్రమ్ ఎయిర్' సంస్థ మంగళవారం నుంచి ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. వారానికి రెండుసార్లు ఈ సర్వీసులు నడవనున్నాయి. ఈ నూతన సర్వీసుతో దక్షిణ భారతదేశం, మధ్య ఆసియా మధ్య ప్రత్యక్ష విమాన అనుసంధానం ఏర్పడింది. ఈ విమాన సర్వీసుల ప్రారంభ కార్యక్రమంలో జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రతినిధి కదిర్ కదిర్వన్, ఏరోప్రైమ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ అభిషేక్ గోయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిర్ కదిర్వన్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం ఒక ప్రముఖ మెడికల్ టూరిజం కేంద్రంగా ఎదుగుతున్న తరుణంలో, ఈ కొత్త అంతర్జాతీయ సర్వీసులు ప్రయాణికులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. తాష్కెంట్‌తో కలిపి హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ప్రస్తుతం మొత్తం 27 అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమాన సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇక దేశీయంగా 74 నగరాలకు విమాన రాకపోకలు సాగుతున్నాయి. ఈ కొత్త మార్గం ద్వారా వాణిజ్య, పర్యాటక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని విమానాశ్రయ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎల్ నినో ఎఫెక్ట్: తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

తెలంగాణపై ఎల్ నినో ప్రభావం

సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు

తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది. ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

నిస్సహాయతతో కలెక్టరేట్ గడప తొక్కే పేదల కన్నీరు తుడవాలి

వారికి అన్ని విధాలా అండగా నిలవాలి .

ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించాలి

పథకాల ప్రయోజనాలు అత్యంత నిరుపేద వర్గాలకు చేరేలా ఉద్యోగులు పని చేయాలి

ప్రభుత్వ ఉద్యోగుల పనితీరుపైనే ప్రభుత్వానికి మంచి పేరు, చెడ్డ పేరు

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉంటూ పనులు సాధించుకుంటాం

గౌరవెల్లి ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో సంప్రదింపులు

రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్తాం

కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారి నిర్మాణానికి 170 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత

సిద్ధాంతపరమైన వైరుధ్యాలను పక్కనపెట్టి కలిసి పనిచేస్తాం

కరీంనగర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులపై పూర్తిస్థాయి సమీక్ష కోసం మరోసారి వస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు

రూ.1096.22 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ.28.70 కోట్లతో నిర్మించిన వివిధ అభివృద్ధి భవనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

రూ.51 కోట్లతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించిన సీఎం

లోకల్ గైడ్: కరీంనగర్ : సమస్యతో, బాధతో, నిస్సహాయ స్థితిలో కలెక్టరేట్ గడప తొక్కే ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకం కలిగించేలా సమీకృత జిల్లా కలెక్టరేట్ పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించాలని వారి కన్నీరు తుడవాలని పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించే విధంగా పనిచేయాలన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి బృందానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఘన స్వాగతం పలికారుకరీంనగర్‌లో రూ.51 కోట్లతో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కలెక్టరేట్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.రూ.29.62 కోట్లతో జిల్లాలో చేపడుతున్న మూడు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణ పనులకు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్లతో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు, కే.ఎస్.సీ.సీ.ఎల్. స్పెషల్ గ్రాంట్స్ కింద రూ.21.60 కోట్లతో చేపట్టిన వరదనీటి మురుగు కాల్వల నిర్మాణ పనులకు, రూ.25 కోట్లతో చేపట్టనున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ బిల్డింగ్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా రూ.5.70 కోట్లతో నిర్మించిన సెంట్రల్ లైబ్రరీ భవనాన్ని, రూ.6.50 కోట్లతో నిర్మించిన కాశ్మీర్ గడ్డ సమీకృత వెజ్--నాన్ వెజ్ మార్కెట్‌ను, రూ.16.50 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిఆర్ఎఫ్ కార్యాలయాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. వేద మంత్రాల, సర్వమత ప్రార్థనల మధ్య జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలెక్టర్ కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేట్ చాంబర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు.నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేకంగా ఆహ్వానితులైన జిల్లా ప్రముఖులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పేద ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించేలా పనిచేయాలని అన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం సంపూర్ణంగా ఉపయోగపడాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు అత్యంత నిరుపేద వర్గాల వరకు చేరే విధంగా ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రతినిధులుగా పేదలకు సేవలు అందిస్తున్న ఉద్యోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.బాధతో, సమస్యలతో కలెక్టరేట్ కార్యాలయానికి సహాయం కోసం వచ్చే వారిని తమ కుటుంబ సభ్యులుగా భావించాలని సీఎం సూచించారు. తమ కుటుంబ సభ్యులకు ఏదైనా సమస్య వస్తే ఎలా స్పందిస్తామో, అదే విధంగా ఇతరుల పట్ల మన ప్రవర్తన ఉండాలని అన్నారు.మనకు అవసరమైన పని జరగకపోతే కుటుంబ సభ్యులు ఏ విధంగా బాధపడతారో ఒకసారి ఆలోచించుకుంటే కార్యాలయానికి వచ్చే వారికి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందని తెలిపారు.ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాంప్రజా పాలన ప్రారంభమయ్యే సమయానికి ఉద్యోగులకు జీతభత్యాలు ఒకటో తేదీన ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నేడు ఆ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు.జీతభత్యాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పదోన్నతులు, బదిలీలు, ఆరోగ్య భద్రత కార్డులు వంటి ఉద్యోగుల సమస్యలను ఉద్యోగుల సహకారంతో పరిష్కరిస్తున్నామని అన్నారు. సమస్యలు మొత్తం పరిష్కారం కాకపోయినా ప్రజలకు సేవలు అందిస్తూనే తమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని ఉద్యోగులకు సూచించారు.రాష్ట్రంలో పర్మినెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర మార్గాల ద్వారా ఉద్యోగాలు చేస్తున్న వారు దాదాపు పదిన్నర లక్షల మంది ఉన్నారని, వారు నాలుగు కోట్ల ప్రజలకు సేవలు అందిస్తున్నారని సీఎం తెలిపారు.సుమారు మూడు శాతం మంది ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ఇది ఎంతో నిష్ఠ, శ్రమతో కూడుకున్న బాధ్యత అని అన్నారు.ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా.. చెడ్డ పేరు రావాలన్నా ఉద్యోగులే కీలకంరాష్ట్ర ముఖ్యమంత్రి లేదా దేశ ప్రధానమంత్రికి మంచి పేరు వచ్చినా, చెడ్డ పేరు వచ్చినా అందులో ఉద్యోగుల పనితీరు కీలకమని సీఎం అన్నారు. ఉద్యోగులు సక్రమంగా పనిచేస్తే ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రధానమంత్రి బాగా పనిచేస్తున్నారని ప్రజలు అంటారని, ఉద్యోగుల పనితీరు సక్రమంగా లేకపోతే ప్రభుత్వాల వల్ల లాభం లేదని ప్రజలు అంటారని పేర్కొన్నారు.ప్రభుత్వాలు ఎన్ని శాసనాలు, చట్టాలు చేసినా, నిధులు, అనుమతులు ఇచ్చినా వాటిని ప్రజలకు చేరవేయాల్సింది ప్రభుత్వ ఉద్యోగులేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.840 కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కరీంనగర్ నగర అభివృద్ధికి చర్యలు చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే అభినందించేందుకు తనకు ఎలాంటి సంకోచాలు లేవని అన్నారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, మిగిలిన సమయంలో కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ రాష్ట్రానికి అవసరమైన పనులు సాధించుకోవాలని చూస్తామని సీఎం తెలిపారు.గౌరవెల్లి ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో సంప్రదింపులుగౌరవెల్లి రిజర్వాయర్ 98 శాతం పూర్తయిందని, సుప్రీంకోర్టులో కేసు కారణంగా మిగిలిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని సీఎం తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు అనుకూలమైన తీర్పు ఇచ్చిందని, దీనిపై కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.వందల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు నిర్మించినప్పటికీ వాటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోతే చేసిన పని మొత్తం నిష్ఫలమవుతుందని అన్నారు.తన ఢిల్లీ పర్యటనలను కొంతమంది అపహాస్యం చేస్తూ 78 సార్లు ఢిల్లీ వెళ్లారని విమర్శిస్తున్నారని సీఎం తెలిపారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వెళ్లాల్సిందేనని అన్నారు.ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం మారం జగదీష్ ఎన్నోసార్లు నాయకుల చుట్టూ తిరుగుతున్నారని, రెండు రోజులు ఆలస్యం అయితే సామాజిక మాధ్యమాల్లో ఆయనను విమర్శిస్తున్నారని తెలిపారు. పనిచేసేవారినే విమర్శిస్తారని, తక్షణమే అనుకున్న పనులన్నీ పూర్తి కావని, అయితే తమ ప్రయత్నంలో ఎలాంటి లోపం ఉండకూడదని అన్నారు.కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారి నిర్మాణానికి 170 ఎకరాల డిఫెన్స్ భూమి మంజూరుహైదరాబాద్ ప్రాంతం నుంచి ఉత్తర తెలంగాణ ప్రాంతాలైన కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాలకు రావాలంటే కంటోన్మెంట్ ప్రాంతం బాటిల్‌నెక్‌గా ఉందని సీఎం తెలిపారు.1995 నుంచి 2004 వరకు చంద్రబాబు, అప్పటి ప్రధాని వాజ్‌పేయి, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నించినప్పటికీ పరిష్కారం కాలేదని అన్నారు.2023 డిసెంబర్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆరు నెలల కాలంలో కంటోన్మెంట్ ప్రాంతంలో 170 ఎకరాల డిఫెన్స్ భూమిని రహదారి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం అప్పగించిందని తెలిపారు.బేగంపేట ఎయిర్‌పోర్టు వద్ద రన్‌వే కారణంగా రహదారి నిర్మాణానికి ఇబ్బందులు ఉన్న ప్రాంతంలో టన్నెల్ రోడ్డు నిర్మాణానికి కూడా అనుమతులు ఇచ్చారని తెలిపారు. దేశంలో ఇలాంటి అనుమతులు మరే రాష్ట్రానికి ఇవ్వలేదని అన్నారు.ఒక సంవత్సరం కాలంలో ఎలివేటెడ్ కారిడార్లు అందుబాటులోకి వస్తాయని, వీటిని రూ.5,000 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని సీఎం తెలిపారు.రాష్ట్రానికి అవసరమైన పనులకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపడం మన బాధ్యత అని అన్నారు.ప్రజల అభివృద్ధి కోసం సిద్ధాంతపరమైన వైరుధ్యాలను పక్కనపెట్టి కలిసి పనిచేస్తాంవిద్యార్థి దశ నుంచి దేశ రాజకీయాల వరకు తనకు అవకాశం రావడం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిద్ధాంతపరంగా వైరుధ్యాలు ఉన్నప్పటికీ ప్రజల అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు.కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధి పనులు, సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు తదితర అనేక అంశాలపై కరీంనగర్ జిల్లాలో పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించేందుకు మరోసారి వస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను సన్మానించి మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, కరీంనగర్ మేయర్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి, వివిధ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

సిడ్నీ స్ట్రాత్‌ఫీల్డ్ మేయర్‌గా తెలంగాణ బిడ్డ..

చరిత్ర సృష్టించిన సంధ్యారెడ్డి!

హైదరాబాద్‌లో చదివి ఆస్ట్రేలియాలో ఇమిగ్రేషన్ లాయర్‌గా స్థిరపడిన సంధ్య

2023లో డిప్యూటీ మేయర్‌గా పనిచేసి తాజాగా మేయర్‌గా ఎన్నిక

తెలంగాణ నుంచి ఆస్ట్రేలియాలో మేయర్‌గా ఎన్నికైన తొలి మహిళగా గుర్తింపు

హోమ్‌బుష్‌లో పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటులో కీలక పాత్ర

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఓ తెలంగాణ మహిళ అరుదైన ఘనత సాధించారు. అత్యంత కీలకమైన స్ట్రాత్‌ఫీల్డ్ పురపాలక సంఘం మేయర్‌గా హైదరాబాద్‌కు చెందిన కర్రి సంధ్యారెడ్డి (శాండీ రెడ్డి) ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ విజయంతో తెలంగాణ నుంచి ఆస్ట్రేలియాలో మేయర్‌గా ఎన్నికైన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ఆమెతో పాటు డిప్యూటీ మేయర్‌గా ఎస్తర్ కిమ్ ఎన్నికయ్యారు. అధికారిక ప్రకటన ప్రకారం, మేయర్‌గా సంధ్యారెడ్డి సెప్టెంబర్ 2028 వరకు, డిప్యూటీ మేయర్‌గా ఎస్తర్ కిమ్ సెప్టెంబర్ 2027 వరకు పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా సంధ్యారెడ్డి మాట్లాడుతూ "స్థానిక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నాను. ఇది ఒక పెద్ద బాధ్యత. కౌన్సిలర్లు, సిబ్బంది, ప్రజల సహకారంతో మన ప్రాంతాన్ని జీవించడానికి, పనిచేయడానికి మరింత అద్భుతమైన ప్రదేశంగా మారుద్దాం" అని తెలిపారు. సంధ్యారెడ్డి నేపథ్యం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌తో ముడిపడి ఉంది. ఆమె స్టాన్లీ కళాశాలలో ఇంటర్మీడియట్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తిచేశారు. 1991లో వివాహం అనంతరం భర్త కర్రిరెడ్డితో కలిసి ఆస్ట్రేలియాకు వలస వెళ్లి, అక్కడ ఇమిగ్రేషన్ న్యాయవాదిగా స్థిరపడ్డారు. కేవలం వృత్తికే పరిమితం కాకుండా, ఆమె స్థానిక సమాజ సేవలో చురుకుగా పాల్గొన్నారు. హోమ్‌బుష్ కమ్యూనిటీ సెంటర్‌లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటులో సంధ్యారెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2020లో 'స్ట్రాత్‌ఫీల్డ్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నారు. 2021లో స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్‌గా ఎన్నికై, 2023లో డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి సంధ్యారెడ్డి బంధువు. ఆమె విజయ వార్త తెలియగానే, బీఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేశ్ బిగాల వంటి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. కౌన్సిల్ నుంచి నిష్క్రమిస్తున్న మేయర్ బెంజమిన్ కాయ్.. సంధ్యారెడ్డికి, ఆమె గతంలో డిప్యూటీ మేయర్‌గా అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\